

“Pinjore Factory of Hindustan Machine Tools” Training Centre at Hindustan Machine Tools Pinjore Factory.

సంపుటి 7
సంచిక 2
ఫిబ్రవరి 1964
విడి ప్రతి 25 న.పై.
సాలు చందా రూ. 3

రవాణా సమాచార్

RAVAANA SAMACHAR

रवाणा समाचार

ది రోడ్ వర్థీ టైర్ వర్క్స్

ఫుల్ సర్కిల్ టైర్ రీట్రేడర్సు

విజయవాడ-2.

నాణ్యమైన రబ్బరుతో, నిపుణులైన పనివారిచే సకాలమున బాగుచే

గ్యారంటీ ఇవ్వగల సంస్థ.

ఒకసారి పనిచేయించిన మీకే తెలియగలదు.

అరిగిపోయిన మీ టైర్లనుగూర్చి శ్రమపడి ఆలోచించకండి.

ఒకసారి ప్రయత్నించిన మా గ్యారంటీ పనితనము, మన్నిక

క్రొత్త టైరు వాడకంతో పోటీచేయగల విధానము తెలియగలదు.

వివరములకు :

ఫోన్ నెం. 276

జయభారత్ మోటార్ స్టోర్స్

పట్నం బజార్ - **గుంటూరు-1**

సంపుటి 7

సంచిక 2

ఫోన్ నెం.

1087

రిజిష్టర్డ్ నెం.

A-103

రవాణాసమాచార్

ధరలనదుపులో

ఉంచేందుకు

సహాయపడండి.

* * *

దేశరక్షణకోసం

పొదుపుచేయండి.

ఎడిటర్ : జిల్లేపల్లి భాస్కరరావు.

శ్రీ శోభకృత్ నామ సంవత్సర మాఘ బహుళ చవితి శనివారం **1—2—64**

పరాపేక్ష రహిత నిస్వార్థ విధినిర్వహణే నేటి స్వాతంత్ర్య పౌరధర్మము.

మనం ఇతరులకై పాటుపడే రోజులు వెనుక పట్టి స్వజాతిరక్షణ, స్వదేశ గౌరవము స్వయం ప్రభుత్వము సాగిస్తూ స్వపరిపాలనాధికారాన్ని చేతపుచ్చుకొని స్వయంరాజా స్వయంమంత్రిగా చెలామణి అవుతున్న యీ రోజుల్లో స్వధర్మ నిర్వహణ మొదటి కర్తవ్యము. అందుచేత ప్రతిపౌరుడు పాలకుడైనా, పాలితుడైనా ఎదిటి వారిపై అధికారపు పెత్తనానికి బిరుసుతనం తగ్గించి ధర్మనిర్వహణకు విలువపెంచాలి. దానికి భిన్నంగా వర్తింపు సాగినంతకాలము అవాంఛితంగా అవినీతి సాగుతుంది. అవినీతి తగ్గుదలకు రాజ్యాంగవేత్తలు వేసే ఏ పథకాలు ఫలితాలను యీయలేవు పన్నుల వసూలు కార్యక్రమం ప్రభుత్వమీనాడు అనుసరిస్తున్న అన్ని విధానాలలోను ఒత్తిడి. ఒరుపుదల ఎంత వుంచినా అవినీతి నాధారమైన అవకాశ విస్మరణ కలుగ లేదంటే దానికి కారణం ప్రజలు తమ పౌర ధర్మాన్ని గుర్తించి విధి నిర్వహణ సరిగ్గా సాగించ లేదన్నమాట.

ప్రభుత్వంవారి పథకాల ప్రమాణాలతో యీ మధ్య దేశవ్యాప్తంగా సాగించిన

"హోంగార్డు" దళాల నిర్మాణంవలన మంచి పౌరులను వారి వారి విధినిర్వహణ గుర్తింపుగా నియమించటం గమనింపవచ్చని ఆశించిన వారి కందరికి వారి ఆశయభగ్నమే జరిగి పోలీసు తాబేదారీతనం మాత్రం ఆ దళాలలో పాదు గొల్పబడటం ఆశ్చర్యకరం. అంటే ప్రభుత్వపు పథకాలు అధిక వుత్తమ ఆశయ స్ఫూర్తితో ఉద్దేశింపబడినప్పటికీ కార్యరంగంలో అవి తమ రూపునే తారుమారుపొంది అమలుపరిచే వారి మనస్సు పోకడకు ప్రత్యక్ష నిదర్శనాలుగా రూపొందుతున్నవన్నమాట. అదే విధంగా రవాణారంగంలోకూడా అభివృద్ధి పథకాలసాగు దల మాట విషయంలోనేమి చట్టనిర్వాహణ కార్యక్రమంలోనేమి అనువర్తనా విధానం లోప భూయిష్టమై అందలి పాలనా వ్యవస్థితి మనోపరి వర్తనకు మారురూపంగా గుర్తింపబడటంతప్ప పాలనా వ్యవస్థయందలి వ్యక్తులు గూడా పౌరు లేయన్న ఉచితత్వ పరిశీలనకు అవకాశం లేని కారణంవలన అధికార విజృంభణ సాగి అనవ సర ప్రమేయం గోచరించి విధి నిర్వహణ విస్మ రింపబడి లోపమంతా పాలితులపై రుద్దబడటం గమనింపదగిన వ్యవహారం. తప్పులు చేయటం మానవ సహజం అనే సూత్రంపై అధికారవర్గీ యులు ప్రజలుగా చలామణి అయ్యే అనధికార వర్గీయులపై నిందలుమోపి తప్పులు ఎన్నటమే చట్టనిర్వాహణ కార్యమని గుర్తించటం వలన వారి బాధ్యత తీరిందనుకోటం తప్ప. చట్టంలోని మర్మాన్ని పోకడను, ఉద్దేశ్యాన్ని ప్రజలకు విశదపరచి ప్రచారంచేసి చట్టంలోనిఅనువర్తనా విధానం పటిష్టితంగా సాగింపజూడటం నేర్చు కోని వారెందరో అభివృద్ధి కీలక కార్యకర్తలుగా చెలామణి కావటం వలన యీనాడు ప్రజలు ప్రభుత్వంవారి మధ్య అభిప్రాయ భేదాలునడిచి ప్రభుత్వాన్ని,ప్రజలు అవినీతిలోసరిజేసుకుంటూ అవకాశమున్నప్పుడు తూలనాడుతుండటం గమ నింపవచ్చు. ప్రజాకార్యకర్తలుగా ఎన్నికైన వారు పరిస్థితుల గమనిక ప్రజాక్షేమ విచక్షణ వదలి పార్టీ నిర్మాణ కృషితో స్వార్థదృష్టిని పెంచి కళంకితమై పాలనకు పూనుకోవటం వలన ప్రజాక్షేమం విస్మరింపబడి పాలనాధికారనిర్ణయ వ్యవస్థీకరణ కాలమందు ప్రజాక్షేమం కుంటు పడి పోతున్నది.

ఈ మధ్య కృష్ణాజిల్లాలో ప్రతి లారీ ఓవర్ లోడ్ మోసే విషయం ప్రభుత్వానికి పెద్ద తప్పుగా కనిపించి, దానినరికట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించింది.

అందుకై అధికారాలు కలిగిన వారందరు పరిశ్రమదారుల లేక పనివారి తప్పులనెన్నటమే పనిగా పెట్టుకున్నారు. వానిపై రీజనల్ ట్రాన్సు పోర్టు అథారిటీవారు అత్యధిక పెనాలిటీలవిధింపు సాగించారు. దానితో పరిశ్రమదారులు దెబ్బ తినిపోతున్నారనటం, తప్పుడుమార్గాల నన్వేషి స్తున్నారనటం గమనింపదగింది. దీనికంటే 72 సెక్షను ప్రకారం "ఓవర్ వెయిట్" కలిగిన ప్రతి బండిలోను కనుగొన్నప్పుడు అధికంగా వుండే బరువును ప్రభుత్వం స్వాధీన పరచుకొని బహిరంగంగా వేలంవేసి ఏర్పాటు సాగిస్తే చట్ట నిర్మాణ ప్రధానాశయం సాగి తీరుతుంది.ఆపరే టర్లు తమ బాధ్యత గుర్తించి, అధిక బరువులు చేరవేయరు. వారు అధికంగా వేసే పన్ను చెల్లించే నావకాశంగాని అవినీతిపద్ధతుల నాసరా గా చేసుకొనేందుకుగాని వీలుండదు. సరుకు దారులుగూడా అధికంగా బరువువేసే. ఆచారా లకి స్వస్తిచెబుతారు. 72 సెక్షనులోని యీ రహస్యాన్ని అటు పాలనాధికారులుగాని ప్రభు

త్వంగాని ఆర్. టి. ఎ. వారు గాని గుర్తించి వారి విధినిర్వహణ సక్రమంగా జరుపనందున సాగే అవినీతి సాగటానికి అవకాశంవుంది. ప్రజలు, లేక పరిశ్రమదారులు తప్పులను ఎక్కువగా చేస్తున్నారుగాని తప్పులనుండి తప్పుకోవడానికి పూనుకోవటంలేదు. స్వతంత్ర భారత దేశంలో అభివృద్ధి ప్రణాళికా నిర్వహణకు కావలసిందల్లా ప్రతిపౌరుడూ తన విద్యుక్త ధర్మాన్ని గుర్తించి ఫలాపేక్ష రహితంగా నిస్వార్థంతో తన ధర్మాన్ని తాను ఆచరించడమే సర్వజన శ్రేయస్సుకు సత్వర దేశ పురోగమనానికి శాశ్వత ప్రయోజన ప్రణాళికా నిర్మాణానికి నాంది కాగలదు. దీన్ని ప్రజలు, పరిశ్రమదారులు, ప్రభుత్వంవారు గమనించటం మొదటి అంశం.

—♦—

Cars & Trucks

TO

Buy or Sell

N. Vasudeva Rao

PHONE 1144

VIJAYAWADA-2.

తీరప్రాంత రవాణా

బొంబాయి తీరంలో నౌకలలో సరకుల ఎగుమతి దిగుమతి విషయంలో త్వరగా తెమిలేందుకు తగిన ఏర్పాట్లు ప్రత్యేకించి చూడబడాలి. బొంబాయి నుండి సాల్ సెట్టిద్వీప ప్రాంతాలకు తానా ప్రాంతాలలో దేశీయ జలరవాణావకాశాన్ని పరిశీలించి సత్వర అభివృద్ధి చర్యలు సాగాలి. రెడ్డీపోర్టుతో కొత్తగా నిర్మింపదలచిన వారు అనవసమని భావించి పొదుపు చేయబడిన ఆకులతులు సొమ్ముతోను రెడ్డీపోర్టు అత్యవసర అభివృద్ధితో పాటు యితర నౌకాకేంద్రాల అభివృద్ధి పథకాలు సాగించాలి. రత్నగిరిని అన్నికాలలో వాడే కేంద్రంగా ఏర్పరచటానికి పూనుకోవాలి. "సేవానవ" అనే పేరుతో తానాప్రాంతంవృద్ధికై వేరే నౌకాశ్రయనిర్మాణంజరపాలి. ఎగుమతి దిగుమతులకు వీలుగా పశ్చిమ తీరములోగల రాష్ట్రాంతర్గత చిన్న రేవుల అభివృద్ధికి పూనుకోవాలి. తీరప్రాంతంలో త్వరగా వెళ్ళే స్టీమరు సర్వీసు సాగాలి. దేశీయ నావికులకు తగిన శిక్షణ యిస్తూ సహకార సంస్థలుగా రూపొంది పనిచేసేవారిని ప్రోత్సహించాలి. బోటు నిర్మాణావకాశాన్ని గుర్తించి పనివారిని ప్రోత్సహిస్తూ ఆర్థిక సహకారంలాంటి ఏర్పాట్లుచేయాలి. నౌకా రవాణాకు అభివృద్ధికై ప్రత్యేక నిధులు కేటాయింపబడాలి.

మహారాష్ట్ర రాష్ట్రంలో రవాణాభివృద్ధి పథకాలు

1 మహారాష్ట్ర ప్రాంతంలో అర్థికంగా మందగించిన ప్రదేశాలలో రోడ్ల నిర్మాణం చురుకుగా సాగించాలి.

2. రాష్ట్ర రహదారులను సిమ్మెంటుతో గాని, పారిష్మెటల్ రోడ్లుగా గాని రూపొందిస్తూ అన్ని కాలాలలోను రాష్ట్ర వ్యాప్తంగా వున్న రోడ్లన్నీ మోటర్లు నడిచేందుకు వీలుగా నీటి దెబ్బకు తట్టుకొనే విధంగా ఏర్పరచి ఆధునిక పద్ధతులపై బ్రిడ్జీలు అవసరమైనచోట్లల్లానిర్మించి సాఫీ రవాణా సౌలభ్యాన్ని కలిగించాలి.

3. నౌకా కేంద్రాలను రైల్వే మార్గాలను ముఖ్యపట్టణాలను పారిశ్రామిక ప్రాంతాలలోను వ్యవసాయక కేంద్రాలలోను ముఖ్యమైన పట్టణ ప్రాంతాలను కలిపేందుకు కావలసిన లింకింగ్ రోడ్లు ఫీడరురోడ్లు పంచదార పరిశ్రమ కేంద్రాలను కలిపేరోడ్లు చుట్టు ప్రక్కల గ్రామాలనుండి ఏర్పరుపబడాలి.

4. జాతీయ రహదారులపై గల చిన్న చిన్న బ్రిడ్జీలు కల్వర్టులు తిరిగి నిర్మించి దెబ్బతిన్న రోడ్డు భాగాన్ని అధిక బరువులు మోసేందుకు తగినట్లుగా ఏర్పరచటం చురుకుగా సాగాలి.

5. జాతీయ రహదారులపై రోడ్ల వెడల్పు కనీసం రద్దీ ప్రాంతాలలో 38 అడుగుల వరకు పెంచి రెండు బండ్లు తప్పుకొని పోయేవీలుగా రూపొందింపబడాలి.

6. బొంబాయి — బెల్గాంరోడ్డు, నాసిక్ జాల్నా — భోపాల్పట్నం రోడ్డు - సూరత్ - ఢులియారోడ్డు, నాగపూర్ — షోలాపూర్ - బెల్గాంరోడ్డు నాగపూర్, మల్కాపూర్ జాల్నా –షోలాపూర్ హాక్పేటరోడ్, నాగపూర్ భోపాల్రోడ్డు నాగపూర్ – భోపాల్ పట్నం రోడ్లస్థాయిని పెంచి జాతీయ రహదారుల వలె రూపొందించాలి.

7. రాష్ట్ర రహదార్లను జాతీయరహదారులను కలిపే చిన్నరోడ్ల నిర్మాణం సాగుతూ పశ్చిమతీరపు జాతీయ రహదారితో రాష్ట్రంలోని తూర్పు ప్రాంతాలనుండి రహదారి వసతులు కలిసే ఏర్పాటు జరగాలి

8. ముఖ్యపట్టణాల గుండా పోయే జాతీయ రహదార్లను పట్టణానికి బయటగా సాగిపోయే అవకాశం కల్గించాలి.

9. బొంబాయి - పూనా రోడ్డుపై ఘాట్ మార్గంలో ఏర్పరుపటానికి ఒప్పుకొన్న మలుపు రోడ్డు నిర్మాణం సాగించాలి.

10. జాతీయ రహదారులపై కదలే తక్కువ వేగపు రవాణా సౌకర్యాలను వేగంగా సాగే మోటార్ల మార్గంలో గాక ప్రత్యేక ఏర్పాట్లు చేసి నడిపించటం ముఖ్యంగా గమనించాలి.

11. ప్రయివేటు పరిశ్రమదారులు పట్టణాలలోను తాలూకాలలోను పెద్ద గ్రామాలలోను కూడా రవాణా సౌకర్య స్థావరాలు ఏర్పరుచుకొనే పద్ధతి నమలు పరచాలి.

12. పంచదార పరిశ్రమ కేంద్రాలవద్ద వాడబడే రబ్బరు టైరు బండ్లు అభివృద్ధికి వీలుగా అప్పుల ఏర్పాట్లు, సహాయనిధి ఏర్పాట్లు కలిగించాలి.

మలబార్ తీరప్రాంతంలో బోట్లు నిర్మాణాభివృద్ధి

మలబార్ తీర ప్రాంతంలో బోట్ల నిర్మాణం గురించి పరిశీలిస్తే అభివృద్ది చెందే అవకాశాలు కలవని తేలింది. అనాదిలో గూడా కోజ్‌కోడ్ జిల్లాలలోని లేనాడు ప్రాంతంనుండి సుగంధ ద్రవ్యాల రవాణా ఇతర దేశాలకు ఈప్రాంతంలో తయారైన పెద్దరకం బోట్లపై సముద్రతరంగాల మధ్య సాగి నడిచేది. కాని యాంత్రికాభివృద్ధి పథకాలపై సముద్రయానం రూపొందింపబడిన నాటినుండి విడిగా బోట్ల వాడిక తగ్గి పెద్దరకం బోట్లకే యింజన్లు తగిలించి నడపబడటం గమనింపదగింది. అదీగాక ఈ మలబార్ ప్రాంతంలో అధికంగా బ్రిడ్జీలు లేని కాలువలు నదీనద ప్రవాహాలు వుండటం వలన ప్రాంతీయ రవాణా పరిశ్రమాభివద్ధి దేశీయ జలరవాణా కార్యక్రమం సాగింపబడటానికి యిచట బోట్లనిర్మాణం సాగుతూనే వుంది. కాలికట్టు తీర ప్రాంతానికి ఏడు మైళ్ళ దూరంలో వున్న 'బైపూర్' అనేచోట యీనాటికి బోట్ల నిర్మాణం సాగుతుంది. అరబ్బుదేశాలనుండి వర్తకులు యీనాటికి ఈ ప్రాంతాలకు వచ్చి వర్షాకాలంలో యిచటి పనివారిచేత కలపతో బోట్ల నిర్మాణం సాగించి వేసగికి తిరిగి ఆ బోట్లపై సముద్ర ప్రయాణం సాగించి తమ దేశాలు చేరుకుంటారు. దీనికి చేరువలో వున్న 'కల్లాయ్' ప్రాంతంలో బోట్ల నిర్మాణానికి కావలసిన కొయ్య దొరుకుతుంది. ఇతర దేశీయులు వారి దేశానికి కొయ్యతెప్పించి అచట తయారు చేయించటం కంటే మనదేశంలోనే వున్న పనివారి నైపుణ్యం నాధారంగా తీసుకోని మంచిరకం బోట్ల నిర్మాణం సాగించటం పొదుపు పద్ధతిగా తీసుకొన్నారు. నాలుకు యీనాటికి 300 బోట్లు యిచట నిర్మింపబడుతుండటం గమనించి జిల్లా ప్రణాళికాధివారి అభివృద్ధ పథకాల తయారుచేసి ప్రభుత్వానికి తెలుపుతూ 500 పనివారికి భృతి కల్పించవచ్చునని ఈనాడు సాగుతున్న బ్రోకరేజి పద్ధతిని అమపు పరచి పనివారి శ్రేయస్సు కాపాడటం ద్వారా దేశ సౌభాగ్యాభివృద్ధితోపాటు దాని నాధారం చేసుకొని మరికొన్ని చిన్నతరగతి కుటీరపరిశ్రమ అభివృద్ధి నాధింపవచ్చునని తెలియజేసారు.

ప్రకటన

పటమటలంక గ్రామంలోనున్న ఆరోగ్య సదనమనే ప్రకృతి చికిత్సాలయంలో చికిత్స పొందుచున్న - రోగులందరి తరుపున రోగులలో ముగ్గురగు (1) బొబ్బా వీరభద్రరావు (2) యీమని నాగిరెడ్డి (3) కాసు పుల్లయ్య అనువారలు వాదులుగానుండి, విజయవాడ డిస్ట్రిక్టు మునసబువారి కోర్టులో ఒ. యస్ 543/63 నెంబరున పింగళి నరసింహారావు వగైరాలపై, దావా దాఖలు చేసినారు గనుక సదరు ఆరోగ్య సదనమనే చికిత్సాలయంలో చికిత్సపొందుచున్న రోగులకు ఎవరికైనా ఆక్షేపణలున్న యెడల ది23-1-63 తేదీన కోర్టుకు హాజరై తెలియపర్చుకోవలెను. **జి. వి. రాఘవరావు**

వాదుల తరపున అడ్వకేట్.

ఆశియా బృహత్ ప్రణాళికల ప్రాముఖ్యత

1963 నవంబరు 8 వ తేదీన ఢిల్లీలో జరిగిన ఆశియా అధిక ప్రాచ్యరాజ్యాల ఆర్థిక సమితి సంస్థ కార్యకలాపాలలో కేంద్ర నౌకా రవాణా మంత్రి శ్రీ రాజబహద్దూర్ పాల్గొన్నారు. అన్ని దేశాలలోను జాతీయ రహదారుల ప్రాతినిధ్యం తప్పక ప్రత్యేకంగా చెప్పవలసివుంటుంది. అందులో ముఖ్యంగా హిందూదేశంలాంటి పెద్ద దేశానికి జాతీయ రహదారుల అభివృద్ధి ఎంతేని ముఖ్యం. దేశవ్యాప్తంగా ప్రతి గ్రామంతోను యితర రహదార్లను కలిపే పథకాలు అనుసరింపబడాలి. అంచేత 1951 నుండి 61 వరకు భారత ప్రభుత్వం రోడ్ల అభివృద్ధికై ఐదువేల మిలియన్లు ఖర్చుచేసి మూడులక్షల కిలోమీటర్ల రోడ్డుకు తయారు చేసుకున్నది. 1966 నాటికి నాలుగు వేల మిలియన్లు ఖర్చుచేసి అభివృద్ధి సాధింపబోతున్నది. రోడ్డు రవాణా కుపకరించే వాహనాల నిర్మాణం వగైరాలపై 1950-51 మధ్య మూడులక్షల మోటారు బండ్ల తయారీతో పాటు 1961-62 చివరికి ఎనిమిదిలక్షల వాహనాలను పొందగలిగింది. ముఖ్యంగా ఆశియా హైవే ప్రాజెక్టు ఇండొనేషియానుండి తుర్కుస్థాన్ వరకు రోడ్డు నిర్మాణాన్ని ఆశించి సాగిస్తున్నారనటమే ముఖ్యవిషయం. అంతర్జాతీయ వ్యాపారము, యాత్రాభినివేశములో అభివృద్ధిని సాధించేదుకు యీ పథకం చాలా ప్రధానం. దీనివలన దేశదేశాలమధ్య సంబంధ బాంధవ్యాలు పెరిగి ప్రజలలో సాంఘిక సాంస్కృతిక సౌజన్యం పెంపొందగలదు. ఈ సరాసరి రోడ్డు నిర్మాణం విషయంలో యెక్కడైనా రోడ్డువేసే అవకాశం లేకపోతే సముద్ర భాగంలో రవాణా సాగే అవకాశ పరిశీలనలో సాఫీతనాన్ని సాగించవచ్చును. అట్టి ఏర్పాట్లకు యీ ప్రణాళికలో అవకాశం కల్పించవచ్చును. పూర్వమునుండే చరిత్ర ప్రసిద్ధి గాంచి వ్యాపార వర్గాలుగా గుర్తింపబడి ప్రాంతాలద్వారా దేశదేశాలను ఆశియా ప్రాచ్యభాగాలలో కలుపుతూ రోడ్ల నిర్మాణం చురుకుగా సాగుతుండడం గమనింపదగింది. ఈ రోడ్లపై వాడవలసిన రహదారి గుర్తుల ఏర్పాటు యునైటెడ్ నేషన్స్ స్పెషల్ ఫండునుండిన్నీ యితర సహాయ పథకాలనుండి యీ ప్రణాళికా నిర్వహణకై పొందపలసిన ఆర్థిక, యాంత్రిక సహాయానికి ఏర్పాట్లుసాగటం గమనించబడింది. ఈ ప్రణాళికాధ్యేయంగా రోడ్ల నిర్మాణం సాగించటమే గాక నిర్మింపబడిన రోడ్లపై సాఫీగా మోటారుబండ్లు నడిచే విధానాన్ని రూపొంది తగిన రూల్సు తయారు చేయాలి. భారతదేశంలో యీమధ్య యిరుగు పొరుగు దేశాలతో సాఫీగా రవాణా సౌకర్యాభివృద్ధి పథకంగా కొన్ని నియామకాలు రూపొందించి సరకుల రవాణాకు ప్రయాణీకుల రవాణాకు యేర్పాట్లు చేయబడ్డాయి. అదే విధంగా అంతర్జాతీయ రహదార్లపై దేశదేశాలమధ్య సరకుల సరఫరాకు ప్రయాణీకుల ప్రయాణాలకు అనుమతి అవకాశం సాఫీగా పద్ధతులపై సాగితీరాలి. ఫెడ

రల్ గవర్నమెంటు పద్ధతిపై రోడ్లు నిర్మింప బడిన రవాణా అనుమతింపబడటం చాలా దేశాలలో పరిపాటి అయివున్నప్పటికి యీమధ్య కలిగిన మార్పులవల్ల హద్దులవద్ద నిర్బంధిక విషయాలనేకం సడలింపబడి దేశానికి మధ్య సాఫీగా రవాణా పథకం అమలు పరచటం గమనించే భారత దేశంలో ముందుగా రాష్ట్రానికి రాష్ట్రానికి మధ్య సాఫీ రవాణాసాగించేందుకు రాష్ట్రాంతర రవాణా సంఘాన్ని నియమించి సులువు మార్గాలు కొన్ని సాధింపబడినాయి. లోగడ మద్రాసులో యీ సంఘంవారు కలిసినప్పుడు సరకుల రవాణా విషయంలో పరిశీలన జరిపేందుకు సబ్ కమిటీ యేర్పాటును సూచించారు. కాని దానికొక రూపుదిద్దలేదు. ఆ కొరత యీసారి ప్రయత్నంలోనైనా సరిదిద్దబడాలి.

1958 లో దేశదేశాలమధ్య మంతనాలు నడిచి యిస్టాంబుల్ నుండి సైగాన్, సింగపూర్ వరకు అంతర్జాతీయ రహదారి నిర్మాణం మొదటి పథకంగా యేర్పరుపబడింది. ఆశియా జాతీయ రహదారి పూర్తి అయ్యేనాటికి 55 వేల కిలో మీటర్ల రోడ్లు 65 లక్షల చదరపు కిలోమీటర్ల ప్రాంతంలో నివశించే ఆరువందల మిలియన్ల జనాభాకు రవాణా వసతి పెంచగలదు. ఈ లక్ష్యాన్ని చేరుకోవటానికి వెంటనే చర్యలు సాగాలి. టర్కిష్ బోర్డరునుండి సైగాన్ వరకు పదివేల ఐదువందల తొంభై కిలోమీటర్ల రోడ్డు వేయబడాలి. ఈనాడుగూడా ఆశియా దేశపు ఒక ప్రక్క ఎల్లనుండి రెండవప్రక్కకు రోడ్డు ప్రయాణం సాగించవచ్చును. కాని దానికి మీ వాహనం మంచిదై వుండాలి. ఉన్నరహదారిలో వదలివేయబడిన రోడ్డు లింకులు తూర్పు పాకిస్థాన్, బర్మా, ఆఫ్ఘనిస్థాన్, ఇరాక్ దేశాలలో వున్నాయి. కాని పునరుద్ధరణకు ఆ యా ప్రభుత్వాలు సహకరించి ఆశియా రహదారి ప్రాజక్టుక్రింద పూర్తిచేయటానికి వెంటనే పూనుకోవాలి. దీనితరువాత రెండవ రహదారిగా ఇరాక్ బోర్డర్ నుండి సింగపూర్ నకు మొదటి రహదారిని టెహరాన్ వద్ద కలుస్తూ పశ్చిమ పాకిస్థానులనుండి క్వెట్టా, రోహ్రి, ముజ్ఫక్త్త ప్రాంతాలలో 'వి' ఆకారంగా సాగి లాహోరు నకు ఉత్తరంగా వచ్చి అమృతసర్, ఢిల్లీ, నేపాల్, ఖాట్మండూల గుండా ఢక్కా దాటి బర్మాదేశం ప్రవేశిస్తూ సింగపూరు చేరుతుంది. అన్ని దేశాలవారు యీ నిర్మాణ కార్యక్రమానికి దోహదం కలుగచేస్తున్నారు.

రవాణా సమాచార్

ఆంధ్రప్రదేశ్ నందు తెలుగులో ప్రచురింప బడు ఒకే ఒక రవాణా సమస్యలకు సంబంధిచిన మాసపత్రిక.

సంవత్సర చందా రు 3-00
విడిప్రతి- న. పై. 25

ఆంధ్రప్రదేశ్ యందన్ని
"హిగిన్ బాథమ్స్"

రైల్వే బుక్ స్టాలుస్సలోను, లోకల్ బుక్ స్టాలుస్సలోను దొరకును.

ఏజంట్లులేని ప్రదేశమందు ఏజంట్లు కావలెను.
'రవాణా సమాచార్', విజయవాడ-2.

యాత్రికులకు ప్రత్యేక సదుపాయాలు

భారత దేశ దర్శనకు విలాసవిహారానికి వచ్చే యితర దేశీయులకు విస్సాలు యిచ్చే విషయంలో భారత ప్రభుత్వం కొన్ని సదుపాయాలు కలిపిస్తున్నది. ఈయాత్రీకులు వారితో గూడా ముడి కెమెరాఫిల్ములను దిగుమతి సుంకం తగులకుండా తెచ్చుకోవచ్చును. చలన చిత్రాలకై వాడబడే కెమెరా ఫిల్ముల విషయంలో మాత్రమే అభ్యంతరం కలదు. భారతదేశంలో విదేశీయులు కొని తీసుకొని పోయే వస్తువులపై పరిమితి నిర్ణయము చేయబడలేదు. భారతదేశానికివచ్చే వారు బంగారు నాణెములుగూడా ఎట్టి నిబంధనా లేకుండా తెచ్చుకోవచ్చునుకాని వానిని తిర్గి వారి దేశం వెళ్ళేటప్పుడు తీసుకుని పోగలమని హామీ ఉత్తరమిచ్చి తిర్గి తీసుకొని పోవలెను. విస్సాలు పొందకుండా భారతదేశ భాగాల్లో దిగే యాత్రీకులకు 72 గంటలు విశ్రాంతి పొందుటకు పర్మిట్లు సాఫీగా యివ్వబడును. భారతదేశంలో కొద్దిరోజులు యాత్రాభినివేశంతో గడిపి తిరిగి వెళ్ళేవారు పూర్వంవలె బ్యాంకు గ్యారంటీ యీాయనవుసరం లేకుండావారు తిర్గు ప్రయాణపు టిక్కెట్టును చూపించిన చాలును. యాత్రీకుల సౌకర్యార్థము కలకత్తా, బొంబాయి, ఢిల్లీ పట్టణాలలో టూరిస్టు డిపార్టుమెంటువారు ప్రత్యేకోద్యోగులను నియమించి వారికి సహాయముగా నుంచెదరు.

సనెట్ ల్యూమరీ

యాత్రికుల విలాసార్థము ఢిల్లీ పట్టణంలో ఎర్రకోటలో 'సనెట్ ల్యూమరీ' అనే విచిత్ర ప్రదర్శన ఏర్పాటు జరుగుతున్నది. ధ్వని, సంగీతము, కాంతిప్రసార భేదాలతో పనిచేస్తూ రాత్రిపూట పొందే కలలమాదిరి ప్రహసనాలతో పూర్వచరిత్రలలోని అపూర్వ గాథా మాధుర్యాన్ని ప్రదర్శించటం తద్వారా చరిత్ర పుటల్లో శాశ్వత స్వర్ణాక్షరాలలో నిలచిన భారత పవిత్ర పౌరాణిక, చారిత్ర వీరోచితగాథ లెన్నో కూర్చి జాతియొక్క ఉజ్జీవితశక్తిని స్ఫురింప జేయాటానికి ఉద్దేశింప బడింది. క్షణికంగా కదలే సెట్టింగుల మధ్య కథ కనుగుణంగా కూర్చిన కామెంటరీలతోను, డైలాగులతోను డ్రామా నడకలో యీ ప్రదర్శన సాగుతుంది, సజీవమైన పాత్రధారులు ప్రదర్శింపక పోయినప్పటికి అట్ట బొమ్మలద్వారా ప్రదర్శన సాధ్యమవుతున్నది, ఇందుకై పూర్వ చారిత్రకపు ప్రశస్తికలిగిన 'ఖాస్ మహల్'లో ఈ ఏర్పాట్లు జరుపబడుచుండుటచే చాలవరకు సెట్టింగులకు వెదకుకోకుండా సహజ నిర్మాణచాతుర్య ప్రదర్శనకు అవకాశంగలదు. దివాన్ కి ఖాస్, హమామ్, దిమోతా మజీద్ వగైరా కట్టడాలు గూడా దీనికై వినియోగింపబడుతాయి. ఈ ప్రదర్శన నిర్వహణకు పాశ్చాత్య నిపుణుడు 'అయాన్ హంటర్' అనేవారిని అహ్వా

నించినారు. వీరు ఎడింబరో ప్రదర్శనోత్సవంలో 5 ఏండ్లు నిర్వాహకులుగా పని చేశారు.

గత డిశంబరులో వీరు ఢిల్లీ, ఆగ్రాలను సందర్శించి కొన్ని చరిత్ర ప్రసిద్ధిగన్న ప్రదేశాలు చూచారు. షహజహాన్ కాలమునుండి ప్రసిద్ధిగన్న పది కథలను వీరు ఏరుకొని ఏర్పాట్లు గావిస్తున్నారు. హిందూదేశ చరిత్ర క్షుణ్ణంగా తెలిసి నాటక, సంగీత పరిచయం కల్గిన వారిని గూడా ప్రభుత్వం ఆహ్వానింప నున్నది. బొంబాయి, ఢిల్లీలలో యీ కథలకు కావలసిన ఏర్పాట్లు తయారు విషయకమైన పనులు పూర్తి చేసి లండన్‌లో పరిసమాప్తికి ఎడిటింగ్ జరిపింప దలచారు. ఇలాంటి ప్రదర్శనలు 1952లో మొదటి సారిగా ఫ్రాన్సులో జరిగింది. ఈనాడు యునైటెడ్ కింగ్‌డమ్, స్పెయిన్, ఇటలీ, గ్రీసు, ఈజిప్టు, అమెరికా యునైటెడ్ స్టేట్సు వగైరా దేశాలలో సాగుచున్నది. ఇదే విధంగా భారత దేశంలో చరిత్ర ప్రసిద్ధిగన్న స్థలాలలో యీలాటి ప్రదర్శన ఏర్పాటునకే ప్రయత్నం నాంది కాగలదు.

క్యారవెల్లీ విమానయానం

57 మిలియన్ల ఖర్చుతో ఇండియన్ ఎయిర్ లైన్సువారు 3 క్యారవెల్లీ విమానాలను కొన్నారు. భారతదేశంలో విమాన సాఫీ రవాణామార్గాలలో వీనిని నడిపిస్తారు. ప్రయాణీకుల కేమీ అదనపుచార్జి తగలదు, ప్రపంచంలో 22 విమానయాన సంస్థలు వీనిని వాడుతున్నారు. 84 మంది ప్రయాణీకులు కూర్చోవచ్చును. గంటకు 510 మైళ్ళు పోగలదు. క్యాబిన్ ఎర్‌కండిషన్ చేయబడి తుపానులను తెలిపే రాడార్ ఫిటింగ్‌తో ముప్పది వేల అడుగుల ఎత్తున ఎగరగలదు. ప్రమాద రహితంగా ప్రయాణాలకీ రకం విమానాలు పేరు పొందాయి.

ఆగ్రా దర్శించే యాత్రికుల వసతి.

భారత పురావస్తు శాఖవారి ఆధ్వర్యంలో ఆగ్రా తాజ్‌మహల్ దర్శించే యాత్రికులకు ఆ శిల్పకళాఖండం యొక్క ప్రశస్తి నర్థిస్తూ హిందీలోను, ఇంగ్లీషులోను విపులంగా ఉపన్యాసాలు చెప్పటమే గాక అన్ని భాగాలు చూపించేందుకు ఎట్టి ప్రతిఫలం కోరకుండా గైడ్ సర్వీసు ఏర్పాటు చేయబడింది.

జిమ్ కార్బెట్ నేషనల్ పార్కు

ఉత్తరప్రదేశ్ నందు ప్రాముఖ్యమైన జిమ్ కార్బెట్ నేషనల్ పార్కునకు యాత్రికులు సందర్శింపవచ్చును, గార్డెన్ గొడుగులు రేడియో రఫరింగ్ రిఫ్రిజిరేటర్ వసతులు కలిగి చూడముచ్చటైన అనేక దృశ్యములుండును. ఉండుటకు వసతి భోజన సదుపాయాలు 'ధికలా' వద్ద కలవు,

శాంతి కుటీర్

భరత్‌పూర్ సమీపంలో అడవి ప్రాంతలలో విశ్రాంతిభవనం 'శాంతికుటీర్' చూడముచ్చట గొల్పును. రకరకాల పక్షుల దర్శనానికి వీలు కలదు. 265 నెంబరు ఫోనుపై అక్కడ రెస్టుహౌస్‌లో రిజర్వు చేయించుకొని యాత్రికులు ఆ ప్రదేశాన్ని దర్శింప వచ్చును.

యాత్రికులకు ప్రత్యేక సదుపాయాలు

భారత దేశ దర్శనకు విలాసవిహారానికి వచ్చే యితర దేశీయులకు విసాలు యిచ్చే విషయంలో భారత ప్రభుత్వం కొన్ని సదుపాయాలు కలిపిస్తున్నది. ఈయాత్రీకులు వారితో గూడా ముడి కెమెరాఫిల్ములను దిగుమతి సుంకం తగులకుండా తెచ్చుకోవచ్చును. చలన చిత్రాలకై వాడబడే కెమెరా ఫిల్ముల విషయంలో మాత్రమే అభ్యంతరం కలదు. భారతదేశంలో విదేశీయులు కొని తీసుకొని పోయే వస్తువులపై పరిమితి నిర్ణయము చేయబడలేదు. భారతదేశానికివచ్చే వారు బంగారు నాణెములుగూడా ఎట్టి నిబంధనా లేకుండా తెచ్చుకోవచ్చునుకాని వానిని తిర్గి వారి దేశం వెళ్ళేటప్పుడు తీసుకుని పోగలమని హామీ ఉత్తరమిచ్చి తిర్గి తీసుకొని పోవలెను. విసాలు పొందకుండా భారతదేశ భాగాల్లో దిగే యాత్రీకులకు 72 గంటలు విశ్రాంతి పొందుటకు పర్మిట్లు సాఫీగా యివ్వబడును. భారతదేశంలో కొద్దిరోజులు యాత్రాభినివేశంతో గడిపి తిరిగి వెళ్ళేవారు పూర్వంవలె బ్యాంకు గ్యారంటీ యీయనవుసరం లేకుండావారు తిర్గు ప్రయాణపు టిక్కేట్టును చూపించిన చాలును. యాత్రీకుల సౌకర్యార్థము కలకత్తా, బొంబాయి, ఢిల్లీ పట్టణాలలో టూరిస్టు డిపార్టుమెంటువారు ప్రత్యేకోద్యోగులను నియమించి వారికి సహాయముగా నుంచెదరు.

సనెట్ ల్యూమరీ

యాత్రికుల విలాసార్థము ఢిల్లీ పట్టణంలో ఎర్రకోటలో 'సనెట్ల్యూమరీ' అనే విచిత్ర ప్రదర్శన ఏర్పాటు జరుగుతున్నది. ధ్వని, సంగీతము, కాంతిప్రసార భేదాలతో పనిచేస్తూ రాత్రిపూట పొందే కలలమాదిరి ప్రహసనాలతో పూర్వచరిత్రలలోని అపూర్వ గాథా మాధుర్యాన్ని ప్రదర్శించటం తద్వారా చరిత్ర పుటల్లో శాశ్వత స్వర్ణాక్షరాలలో నిలచిన భారత పవిత్ర పౌరాణిక, చారిత్ర వీరోచితగాథ లెన్నో కూర్చి జాతియొక్క ఉజ్జీవితశక్తిని గుర్తింప జేయాటానికి ఉద్దేశింప బడింది. క్షణికంగా కదలే సెట్టింగుల మధ్య కథ కనుగుణంగా కూర్చిన కామెంటరీలతోను, డైలాగులతోను డ్రామా నడకలో యీ ప్రదర్శన సాగుతుంది, సజీవమైన పాత్రధారులు ప్రదర్శింపక పోయినప్పటికి అట్ట బొమ్మలద్వారా ప్రదర్శన సాధ్యమవుతున్నది, ఇందుకై పూర్వ చారిత్రకపు ప్రశస్తికలిగిన 'ఖాస్ మహాల్'లో ఈ ఏర్పాట్లు జరుపబడుచుండుటచే చాలవరకు సెట్టింగులకు వెదకుకోకుండా సహజ నిర్మాణచాతుర్య ప్రదర్శనకు అవకాశంగలదు. దివాన్ కి ఖాస్, హమామ్, దిమోతా మజీద్ వగైరా కట్టడాలు గూడా దీనికై వినియోగింప బడుతాయి. ఈ ప్రదర్శన నిర్వహణకు పాశ్చాత్య నిపుణుడు 'అయాన్ హంటర్' అనేవారిని ఆహ్వా

నించినారు. వీరు ఎడింబరో ప్రదర్శనోత్సవంలో 5 ఏండ్లు నిర్వాహకులుగా పని చేశారు.

గత డిశంబరులో వీరు ఢిల్లీ, ఆగ్రాలను సందర్శించి కొన్ని చరిత్ర ప్రసిద్ధిగన్న ప్రదేశాలు చూచారు. షహజహాన్ కాలమునుండి ప్రసిద్ధి గన్న పది కథలను వీరు ఏరుకొని ఏర్పాట్లు గావిస్తున్నారు. హిందూదేశ చరిత్ర క్షుణ్ణంగా తెలిసి నాటక, సంగీత పరిచయం కల్గిన వారిని గూడా ప్రభుత్వం ఆహ్వానింప నున్నది. బొంబాయి, ఢిల్లీ లలో యీ కథలకు కావలసిన ఏర్పాట్లు తయారు విషయకమైన పనులు పూర్తి చేసి లండన్‌లో పరిసమాప్తికి ఎడిటింగ్ జరిపింప దలచారు. ఇలాంటి ప్రదర్శనలు 1952లో మొదటి సారిగా ఫ్రాన్సులో జరిగింది. ఈనాడు యునైటెడ్ కింగ్‌డమ్, స్పెయిన్, ఇటలీ, గ్రీసు, ఈజిప్టు, అమెరికా యునైటెడ్ స్టేట్సు వగైరా దేశాలలో సాగుచున్నది. ఇదే విధంగా భారత దేశంలో చరిత్ర ప్రసిద్ధిగన్న స్థలాలలో యీలాటి ప్రదర్శన ఏర్పాటునకే ప్రయత్నం నాంది కాగలదు.

క్యారవెల్లీ విమానయానం

57 మిలియన్ల ఖర్చుతో ఇండియన్ ఎయిర్ లైన్సువారు 3 క్యారవెల్లీ విమానాలను కొన్నారు. భారతదేశంలో విమాన సాఫీ రవాణామార్గాలలో వీనిని నడిపిస్తారు. ప్రయాణీకుల కేమీ అదనపుచార్జి తగలదు, ప్రపంచంలో 22 విమానయాన సంస్థలు వీనిని వాడుతున్నారు. 84 మంది ప్రయాణీకులు కూర్చోవచ్చును. గంటకు 510 మైళ్ళు పోగలదు. క్యాబిన్ ఎర్‌కండిషన్ చేయబడి తుపానులను తెలిపే రాడార్ ఫిటింగ్‌తో ముప్పది వేల అడుగుల ఎత్తున ఎగరగలదు. ప్రమాద రహితంగా ప్రయాణాలకీ రకం విమానాలు పేరు పొందాయి.

ఆగ్రా దర్శించే యాత్రికుల వసతి.

భారత పురావస్తు శాఖవారి ఆధ్వర్యంలో ఆగ్రా తాజ్‌మహల్ దర్శించే యాత్రికులకు ఆ శిల్పకళాఖండం యొక్క ప్రశస్తి వర్ణిస్తూ హిందీలోను, ఇంగ్లీషులోను విపులంగా ఉపన్యాసాలు చెప్పటమే గాక అన్ని భాగాలు చూపించేందుకు ఎట్టి ప్రతిఫలం కోరకుండా గైడ్ సర్వీసు ఏర్పాటు చేయబడింది.

జిమ్ కార్బెట్ నేషనల్ పార్కు

ఉత్తరప్రదేశ్ నందు . ప్రాముఖ్యమైన జిమ్ కార్బెట్ నేషనల్ పార్కునకు యాత్రీకులు సందర్శింపవచ్చును, గార్డెన్ గొడుగులు రేడియో రకారింగ్ రిఫ్రిజిరేటర్ వసతులు కలిగి చూడముచ్చటైన అనేక దృశ్యములుండును. ఉండుటకు వసతి భోజన సదుపాయాలు 'ధికలా' వద్ద కలవు,

శాంతి కుటీర్

భరత్‌పూర్ సమీపంలో అడవి ప్రాంతలలో విశ్రాంతిభవనం 'శాంతికుటీర్' చూడముచ్చట గొల్పును. రకరకాల పక్షుల దర్శనానికి వీలు కలదు. 265 నెంబరు ఫోనుపై అక్కడ రెస్టు హౌస్‌లో రిజర్వు చేయించుకొని యాత్రీకులు ఆ ప్రదేశాన్ని దర్శింప వచ్చును.



యాత్రీకుల వసతి నిమిత్తం కుతుబ్ మీనార్

కుతుబ్ మీనార్ శిఖర దర్శనానికి వెళ్ళినవారికి అచట మంచి ఫలహారశాల నొకదానిని భారత టూరిస్టు డిపార్టుమెంటు వారి ఆధ్వర్యాన సాగుచున్నది. దానిలో హిందూ దేశమందలి అన్నిరకముల రుచికర పదార్ధములు తయ్యారి సాగాను.

జైపూర్ మ్యూజియం

జయపూర్ పట్టణంలో జయపూర్ మహారాజాగారి మ్యూజియంను ప్రేక్షకులందరు ఉదయం 9 గంటలనుండి సాయింత్రం 5 గంటల వరకు చూడవచ్చును.

మధ్యప్రదేశ్ లో రోడ్డురవాణా

మూడేళ్ళలోగా రాష్ట్రంలో రోడ్డురవాణా జాతీయం చేయటానికి అవసరమైన శాసనాన్ని విదానసభ వచ్చే బడ్జెటు సమావేసంలో ప్రవేశ పెట్టనున్నట్టు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. సి. మిశ్రా నేడిక్కడ వెల్లడిచేశారు. పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఆయన రోడ్డురవాణా జాతీయీకరణ కార్యక్రమం రచింపబడిందని, దాని నిప్పుడు రాష్ట్రప్రభుత్వ ఆర్ధిక. అభివృద్ధి, ప్రణాళికా విభాగలు పరిశీలుస్తున్నాయని తెల్పారు.

ట్రాక్టర్ల ఉత్పత్తి ఫ్యాక్టరీ

వ్యవసాయరంగంలో అభివృద్ధికరమైన పెద్ద మార్పును తీసుకునిరావాలంటే దానికి తగు పెట్టుబడి, సాంకేతిక సౌకర్యాలు, మానవ నైపుణ్యం, సువ్యవస్థీకరణ మున్నగునవి లభింప జేసి దానినొక వాణిజ్య వ్యవస్థగా రూపొందించాలని కేంద్ర ప్రణాళికామంత్రి, ఆర్థిక సహాయమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నేడు బొంబాయిలో వాణిజ్య పట్టభద్రుల సంఘాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ వెల్లడి చేశారు.

వ్యవసాయ కార్యకలాపాలకు వినియోగించే చిన్న ట్రాక్టర్లను ఉత్పత్తి చేయటానికి ప్రభుత్వ రంగంలో ఒక ఫ్యాక్టరీని నెలకొల్పాలని కేంద్ర ప్రభుత్వం నిశ్చయించిందని ఆయన తెల్పారు.

రోడ్డురవాణా సంస్థలో అక్రమాలకు నిరసన

హైదరాబాదు శాఖసిబ్బంది సంఘ నిర్ణయం

"నిబంధనలను త్రోసిపుచ్చి పరిశ్రమకు హాని కలిగే విధంగా" రోడ్డురవాణాసంస్థ ప్రమోషన్లు, నియామకాలు చేసినందుకు నిరసనగా సమ్మె జరుప వలసిందిగా కార్మికులను కోరాలని ఆ సంస్థ నగరశాఖ ఉద్యోగుల సంఘం తాలూకా కౌన్సిల్, రాష్ట్ర సంఘానికి ఏకగ్రీవంగా సిఫార్సు చేసింది.

తమ కోరికలను సాధించేందుకు జనవరి 30వ తేదీనుంచి నిరవధికంగా నిరాహారదీక్ష సాగించ వలసిందని శాఖ నాయకులను ఈ తీర్మానం ఆదేశించింది.

ప్రణాళిక సంఘంతో నియోగి విభేదాలు
రాజీనామాకు అసలు కారణం

ప్లానింగ్ కమిషన్ తాలూకు రవాణావిధాన. సంయోజన సంఘం అధ్యక్షుడు శ్రీ నియోగి ఆరోగ్య కారణాలవల్ల రాజీనామా ఇవ్వలేదని ప్రణాళికా సంఘంతో పేచీలువచ్చి ఇచ్చారని తెలుస్తున్నది.

1963 సెప్టెంబరులోనే శ్రీనియోగి తమ రాజీనామాను పంపించారట; దానిని ఈ నెల మొదట్లో ప్రధానమంత్రి ఆమోదించారట.

తన ఈ రాజీనామాను గురించి శ్రీనియోగి త్వరలోనే ఒక ప్రకటన చేస్తారని తెలుస్తున్నది.

టాంకుల నిర్మాణం

ఫ్రెంచి సహకారంతో ఏ. యం. ఎక్సలైట్ టాంకుల నిర్మాణముగూర్చి ఆయుధఉత్పత్తి మంత్రిత్వ శాఖ పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నది, అయిదేళ్ళ క్రితము భారతీయసైన్యము కొన్ని ఫ్రెంచి టాంకులను తెప్పించారు. ఇవి మన అవసరాలకు తగినట్లుగా వున్నట్లు కనిపించాయి. ప్రస్తుతము ఒక ఫ్రెంచి బృందము ఆవడిలోని టాంకులు కర్మాగారమును సందర్శించారు.

మోటార్ వాహనాల చట్టం సవరణ
చిత్తు నిబంధనల ప్రకటన

మద్రాసు మోటారు వాహనాల చట్టం, 1940ని సవరించి 148- ఎ నిబంధనకు అదనంగా ఒక సవరణను ప్రతిపాదిస్తూనేడు ప్రజాభిప్రాయం నిమిత్తం చిత్తు నిబంధనలను ప్రభుత్వం నేడు ప్రకటించింది.

అలాగే 1956వ సంవత్సరపు హైదరాబాద్ మోటారు వాహనాల చట్టం 151- ఇవికూడా సవరించడానికి ప్రభుత్వం ఉద్దేశించింది.

కర్నూలుజిల్లా రైల్వే ప్రయాణీకుల విజ్ఞప్తి

కర్నూలు జిల్లా రైల్వే ప్రయాణీకుల కార్య వర్గ సమావేశము పురపాలక సంఘ అధ్యక్షుత శ్రీ పాలాది రామయ్య అధ్యక్షతన ఇటీవల జరిగినది.

ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేకంగా మధ్యతూర్పు మండలాన్ని సికింద్రాబాద్‌లో ఏర్పాటు చేయాలని, బెంగుళూరు నుండి సికింద్రాబాద్ బ్రాడ్ గేజి వేయాలని ద్రోణాచలం నుండి సికింద్రాబాద్ వరకు రైల్వే ప్రయాణీకులకు మంచి తిను బండారాలు, కాఫీ వగైరాలు ముఖ్యమైన స్టేషనులలో ఏర్పాటు చేయాలని, తర్వాత కర్నూలు నుండి వెళ్ళే మొదటి తరగతి ప్రయాణీకులకు రిజర్వుడు సీట్లు కొన్ని కేటాయించాలని కోరుతూ తీర్మానించడ మైనది. శ్రీయుతులు గంజునాగప్ప, అబ్దుల్ ఖాన్, ఆర్. వి. శేషాద్రి, తిప్పన్న, విజయలక్ష్మిదేవి చవుడా హాజరైనారు.

ఓడలు ఒడ్డు పట్టకుండా కొత్త సాధన

కళాసులు ఎంత జాగ్రత్తగావున్న ఓడలు-ముఖ్యంగా నదులలో తిరిగే ఓడలు - ఒక్కొక్కప్పుడు ఒడ్డుపట్టే ప్రమాదం వుంది. నదులలో తరచు ఒండ్రు పేరుకుంటూ వుంటుంది. అది త్వరత్వరగా కూడా పేరుకుంటుంది. వేగంతో వచ్చే ఓడలు ఆఇసుక మేటలలో దిగబడిపోవచ్చు అలాంటి చిక్కులతో కూడిన నదులలో

ఓడయి సరంగులు కొన్నిచోట్ల ఓడవేగాన్ని బాగా తగ్గించి మెల్లగాను మరికొనిచోట్ల అతి వేగంగాను పోవలసి వుంటుంది. ఆ మార్పు నిజంగా అవసరమో లేదో సరిగా తెలియ కుండానే జాగ్రత్తకోసం వాతలా చేయవలసి రావచ్చు. ఫలితంగా, ఇంజను మెల్లగా పని చేసినప్పుడు ఎక్కువ నూనెతాగుతుంది. త్వరగా కూడా అరిగిపోతుంది.

నీటి లోతునుబట్టి ఓడ వేగాన్ని కంట్రోలు చేసే కొత్త ఆటోమేటిక్ సాధనాన్ని ఒకదానిని కీవ్ నగరంలోని హైడ్రాలిక్ ఇంజనీరింగు సంస్థ లోను, యంత్రనిర్మాణ సంస్థలోను పనిచేసే సోవియట్ శాస్త్రజ్ఞులు కలిసి రూపొందించారు. దానికి వారు "ఆటోమేటిక్ కెప్టెన్" అని నామకరణం చేశారు. నీటియొక్క లోతును బట్టి ఆ సాధనం దానంతటదే ఇంజనుయొక్క వేగాన్ని మార్పుచేస్తూ వుంటుంది. నీరు లోతుగా వున్నప్పుడు వేగంగాను లోతు తక్కువగా వున్నప్పుడు మెల్లగాను నడిచేటట్లు చేస్తుంది.

ఏలూరునుండి కొల్లేటికి రోడ్డు

రు 20 వేలు మంజూరు

ఏలూరునుండి చాటపర్రుమీదుగా కొల్లేటికి రోడ్డు వేసేందుకుగాను రు 20 వేలు, ఏలూరు నుండి కొప్పాకకు రోడ్డు వేయడానికి జిల్లా పరిషత్ కార్యాలయ భవనంపై మేడవేసేందుకు 20 వేలూ పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ ఆవరణలో 'అతిథి గృహం'కొకదానిని నిర్మించే నిమిత్తము పరిషత్ స్థాయీ సంఘం రు 50 వేలు మంజూరు చేసిందని జిల్లా పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు. తెలియజెశారు.

కందుకూరు డివిజన్ రైల్వే ప్రయాణీకుల సంఘం

కందుకూరు డివిజన్ రైల్వే ప్రయాణీకుల సంఘం సర్వసభ్య సమావేశము ఈ నెల 11 న శ్రీ బి. శంకరరెడ్డి ఆధ్యక్షతన జరిగినది. శ్రీ ఏ. వి. నాయుడు సమావేశాన్ని ప్రారంభించారు.

కందూకూరు డివిజన్‌లో రైలు ప్రయాణీకు లకు వలయువసతులను సమకూర్చే విషయమై రైల్వే ఆధికారులతో సంప్రదించేందుకు ఒక సంఘాన్ని ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత్వం శ్రీ ఏ. వి. నాయుడు, శ్రీ బి. శంకరరెడ్డి ప్రసంగించారు. క్రిందివారితో ఒక కార్యవర్గ సంఘం ఎన్నుకోబడినది. శ్రీయుతులు బత్తు శంకరరెడ్డి (ఆధ్యక్షుడు) సామంతుల లక్ష్మీనరసారెడ్డి (ఉపాధ్యక్షుడు), ఏ. వి. నాయుడు (ప్రధాన కార్యదర్శి), పర్ణశాల రామానుజాచార్యులు (స. కా.), సయ్యద్ అమీన్ సాహెబ్. కరణం కొండియ్యనాయుడు, తోట భుజంగరాధా నాయుడు, గుంజా లక్ష్మయ్య, షేక్ బాబూ సాహెబ్, ఆళ్ళ అప్పిరెడ్డి, తన్నారు మార్పలు ద్రాయిలు.

రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పరేషన్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము జనవరి 11 నుండి ఈ క్రింది వారిని రోడ్డు ట్రాన్సుపోర్టు కార్పరేషన్ సభ్యులుగా నియమించారు. అధ్యక్షుని పదవీ కాలము 1964– నవంబరు 30 న పూర్తి అవుతుంది.

వైస్ అడ్మిరల్ ఆర్. డి. కటారి ఐ. యస్ (రిటైర్డు) ఆధ్యక్షుడు, రహదార్ల ఛీఫ్ ఇంజనీరు,

హోం (రవాణా) శాఖ డిప్యూటీ కార్యదర్శి, శ్రీయుతులు జె. చొక్కారావు, ఏ. బాపినీడు కె. విజయభాస్కరరెడ్డి, బి. కె. నెహ్రూ, టి. ఎన్. సంతానం, రైల్వే మంత్రిత్వం తరపున ఇద్దరు ప్రతినిధులు.

ట్రాక్టర్ల తయారీకి అదనపు లైసెన్సులు

కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

వ్యవసాయావసరాలకు కావలసివచ్చే ట్రాక్టర్ల తయారీకి అదనంగా లైసెన్సులు మంజూరు చెయ్యాలని కేంద్ర ప్రభుత్వం నిశ్చయించింది. తక్కువ అశ్వశక్తికల ట్రాక్టర్లు- 10–18 అశ్వశక్తికలవి-తయారుచేసే పథకాలకు ప్రాధాన్యం ఇవ్వటం జరుగుతుంది.

ఇటీవల ట్రాక్టర్ల పరిశ్రమనుగూర్చి జరిపిన దర్యాప్తులో. లైసెన్సు పొందిన కొన్ని సంస్థలు సంతృప్తికరమైన ప్రగతి సాధింపలేదని తెలియవచ్చింది. తత్ఫలితంగా ఉత్పత్తి సదుపాయాలు ఏర్పడలేదు. దేశంలో ఈ పరిశ్రమ ఇంత మందకొడిగా ఉన్నందువల్లనే రూపాయలు-చెల్లింపు పద్ధతిని అంగీకరించే దేశాలనుంచి విరివిగా ట్రాక్టర్లు దిగుమతి చేసుకోవలసి వస్తోంది.

వ్యవసాయోత్పత్తి త్వరితంగా అభివృద్ధి పరచాలని నిర్ణయించుకున్నందువల్ల నాలుగవ ప్రణాళికకాలంలో, మూడవ ప్రణాళికలో పెట్టుకున్న లక్ష్యానికి రెట్టింపుకుపైగా ట్రాక్టర్లు కావలసి వస్తాయని అంచనా. మూడవ ప్రణాళికలో సాలుసరి 10 వేల ట్రాక్టర్లు అవసరమవుతాయని అంచనా వేసుకోవటం జరిగింది.

హైదరాబాదులో టెలిఫోను సౌకర్యాలు

2000 కొత్తమార్గాలకు ప్రారంభోత్సవం

టెలిఫోను జిల్లా మేనేజరు శ్రీ ఎస్. జి. కె. రెడ్డి సతీమణి శ్రీమతి లక్ష్మీకాంతరెడ్డి నిన్న సాయంత్రము గాలిగూడాలో 2000 టెలిఫోను లైనులు విస్తరణకు ప్రారంభోత్సవం చేశారు. ఇందులో 1400 గాలిగూడాలోను, 600 సైఫాబాద్‌లోను వున్నాయి. మొత్తము నిన్నరాత్రి నుంచి 1600 కొత్తఫోనులు పనిచేయుచున్నది. శ్రీ ఆవసరాల వెంకట్రాయుడు (డివిజనల్ ఇంజనీరు) స్వాగతమిచ్చారు.

శ్రీ ఎస్. జి. కె. రెడ్డి మాట్లాడుతూ గత 8 మాసాల్లోను జరిగిన ప్రగతి అద్భుతమనీ ఫోనులు లభించడము అపూర్వమనీ 50% అభివృద్ధి జరిగినదనీ ఇందులో రంధ్రాన్వేషణ తప్పరులుగా గాక జరిగినపనిలో గుణప్రశంస అవసరమన్నారు.

అనంతరము సిబ్బంది సంగీతవాద్య, నృత్య ప్రదర్శన చేశారు. శ్రీ కె. ఎస్. రఘునాథన్ అభివందనలు తెలిపారు.

నిన్న అర్ధరాత్రినుంచి 1600 కొత్తదరఖాస్తుదార్లకు టెలిఫోనులు వచ్చాయి. ఇందులో 1250 మంది గాలిగూడా ప్రాంతమువారు 350 మంది సైఫాబాద్ ప్రాంతమువారు వున్నారు.

రోడ్డు ప్రమాదాల నిరోధం:

బొంబాయి, మద్రాసు, కలకత్తాలలో బర్మాషెల్ ఒకేసారి ప్రారంభించినరోడ్డు భద్రత ఉద్యమం గురించిన కంపెనీ పథకాలను జనరల్ మేనేజర్ శ్రీ పి. జె. కికిన్సన్ ఈ మధ్యనే వెల్లడించారు. అందులో ఈ క్రింద వివరాలు పేర్కొన్నారు:

"ఈ ఉద్యమం రూపొందించడానికి బర్మాషెలుకు చాల నెలలుపట్టింది. ఇది అన్నివిధాల అర్థమయిన ఉద్యమమని, సమాజశ్రేయస్సుకు తోడ్పడగలదని, తోచినందునే ఈ ఉద్యమం ప్రారంభమయింది. ప్రస్తుతం జరుగుతున్న ప్రమాదాల సంఖ్య, మున్ముందు రోడ్డురవాణా విషయంలో కనుపించే అభివృద్ధి, లెక్కలోకి తీసుకుంటే 1973 నాటికి రెండులక్షలమంది చనిపోతారని అంచనా వేశారు. ఇది అనవసర మయినప్రాణనష్టం, కనుక దీన్ని నివారించలంటే ప్రభుత్వం ఈ దుర్ఘటనల తగ్గింపుకుచేసే ప్రయత్నాలలో, కృషిలో, ప్రయాణీకులు బాటసారులుకూడా పాల్గొనడం అవసరం. బర్మాషెల్‌కుకూడా రోడ్లవసరం కలదు గనుకనే ముందుగనే శ్రద్ధగా ఉద్యమాన్ని చేపట్టింది"

"ఇలా సిద్ధపడేముందు ఈ సంస్థ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయాలను స్వీకరించింది. ఆ పిదప అనగా వారి ప్రోత్సాహం లభించాకనే వివరంగా సన్నాహాలు చేసుకున్నది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కృషిలో చివరదాకా సలహా, సహకారం, ఇస్తూనే వచ్చాయి."

"కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు ఈ సమస్యా పరిష్కారానికై శాసనాలు చేస్తున్నాయి. ట్రాఫిక్ కంట్రోలు ద్వారా అమలు పరచింది. కాన బర్మాషెల్ మాత్రం ఒక కొత్తపద్ధతిలో ప్రమాదాల నిరోధానికి పూనుకున్నది. అది ప్రజలలో బాగా ప్రచారం చేయడం. వారు ఈ విషయంలో శ్రద్ధవహించేట్లు చూడడం వప్పించడం. ఈ సందర్భంలో ఒక రంగు చిత్రాన్ని బర్మాషెల్ నిర్మించి విడుదల చేయబోతున్నది. ఢిల్లీ బొంబాయి, మద్రాసు, కలకత్తాలలో పత్రికలు, పోస్టర్లు ద్వారా బాగా హెచ్చరించగలదు. ప్రయత్నించి ప్రజలను విద్యావంతుల గావించడం. అనగా ప్రభుత్వం కేటాయించే స్థలంపై పిల్లలకు పార్కులు నిర్మిస్తారు. ఇవి పాఠశాల బాలబాలికలకు ఉద్దేశింపబడినవి. వీటిల్లోమామూలుగా ట్రాఫిక్ దీపాలు. బోలెడు రహదార్లు, పెట్రోలు పంపులు. పెడల్ కార్లు అన్నీ వుంటాయి. ఇతర ప్రధాన రహదార్లపై ట్రాఫిక్ ఎలావుంటుందో వీటిలో కూడా అలాగే వుంటుంది. ట్రాఫిక్ పోలీసులు వీరికి తగుశిక్షణనిస్తారు. ఢిల్లీ, కలకత్తా, బొంబాయిలలో ఈ పార్కుల నిర్మాణం జరుగుతుంది"

"ఇవిగాక పిల్లలకు హాస్యచిత్రాలు. చిన్న పుస్తకాలువంటివి బర్మాషెల్ విడుదలచేస్తుంది. రోడ్డు భద్రతమార్గాలు సూచించే పుస్తకాన్ని కార్ల వాడకందారులకు అందుబాటులో వుంచుతుంది. అన్ని ప్రధాన భాషలలోను ఇవి ప్రచు

రించబడుతాయి. ఇందులోని అంశాలను కూర్చడంలో కేంద్రరవాణాశాఖ రాష్ట్రప్రభుత్వాలు తోడ్పడ్డాయి."

"రోడ్ల వాడకందారులు తమ అజాగ్రత్తను, స్వార్థాన్ని కాస్త తగ్గించుకుని మరింత సానుభూతితో వ్యవహరిస్తే రోడ్లపై దుర్మరణాలను తగ్గించవచ్చును."

కోర్కెలదినం

ఆంధ్రారోడ్డు రవాణా కార్పొరేషన్ జాతీయ కార్మిక సంఘం ఫిబ్రవరి 7న అన్ని డిపోలు డివిజనులలో "కోర్కెల దినము"గా పాటిస్తారని ఆంధ్రప్రదేశ్ జాతీయ కార్మిక కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ వేదుల జగన్నాధరావు నేడు ఇక్కడ వెల్లడించారు.

జీవన మూల్యంతో కరవు భత్యమును జోడించాలని ఇంటిఅద్దె అలవెన్సు ఇప్పించాలని ఓవరుటైమూ బకాయీలు ఇప్పించాలనేవి కోర్కెలలో కొన్నిగా ఉన్నాయి.

కృష్ణాజిల్లాలోని డిపోలలో బాధ్యతగల పౌరులనుండి అవినీతి ఆరోపణలు వచ్చిన కొంతమంది ఉద్యోగులపై చర్య తీసుకోవాలనికూడా కోరుతారని శ్రీ జగన్నాధరావు అన్నారు.

గ్రాండ్ ట్రంకుమార్గంలో అదనపు రైళ్లు

హైదరాబాద్ - మద్రాస్‌ల మధ్య అదనముగా రైళ్ళను నడిపేవిషయం గ్రాండ్ ట్రంకు మార్గములో అదనపు అవకాశము లభ్యమైనప్పుడు పరిశీలించ బడుతుంది.

సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజరు శ్రీ రతన్‌లాల్ నిన్న ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పరిశ్రమల మండలుల సమాఖ్య ప్రతినిధి వర్గానికి పై హామీ ఇచ్చారు. సమిష్టి సమావేశానికి హాజరైన రైల్వేల సాధక బాధలను వివరించే అవకాశము కల్పించినందుకుగాను సభ్యులకు శ్రీ రతన్‌లాల్ కృతజ్ఞత తెలిపారు.

సనత్‌నగర్, మేలాలీ ప్రాంతాలలో జరుగుతున్న పారిశ్రామిక అభివృద్ధిని సమాఖ్య జనరల్ మేనేజరు దృష్టికి తెచ్చారు. శ్రీ మాచర్ల రామారావు అనేక ఇతర సూచనలు చేశారు.

అదనపు రైళ్ళవిషయంలో మద్రాసు - న్యూఢిల్లీ మధ్య 1964 ఏప్రిల్‌నుండి వారానికి రెండుసార్లు నడిచే ఎక్స్‌ప్రెస్ రైలును ప్రవేశపెట్టనున్నట్టు, హైదరాబాద్‌నుండి మద్రాస్, ఢిల్లీ వెళ్ళేవారికి కొంత సౌకర్యము ఏర్పడగలదని శ్రీ రతన్‌లాల్ తెలియజేశారు.

అదిలాబాద్‌లో వాహనుల సరఫరా, రైళ్లలో ప్లాట్‌ఫారములపైన బిచ్చగాండ్ర బెడద. రైళ్ళ వేళలు గూర్చి గూడా చర్చించారు.

అంతకుముందు జనరల్ మేనేజరును ఆంధ్రప్రదేశ్ ధాన్యము, విత్తనాల వర్తకుల సంఘం ప్రతినిధులను కలుసుకొన్నారు. వాగను కోటా పద్ధతి రద్దు, మూడవతరగతి ప్రయాణీకులకు వసతి, బొంబాయి- సికింద్రాబాద్‌ల మధ్య నెం 31, 32 ఎక్స్‌ప్రెస్ వేళ్ళల్లో మార్పులు గూర్చి చర్చ జరిగింది.

నౌకాబలాల అభివృద్ధి

చైనా, పాకిస్తాన్ దేశాలు తమ నౌకా బలాలను పెంచుకుంటున్న దృష్ట్యా భారత్ అత్యవసరంగా తన నౌకారక్షణను పటిష్టం చేసుకోవాలని కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ కార్యదర్శి శ్రీ రఘునాథ్‌సింగ్ ఎం. పి నేడు విజ్ఞప్తి చేశారు.

ఆయన తన ప్రకటనలో చైనా 30 జలాంతర్గాములను సేకరించినట్టు వార్తావచ్చిందనీ చైనా తన నౌకాబలాన్ని పెంచుకుంటున్నదని, చైనా నౌకాబలం ప్రపంచంలోబహుశామూడవ స్థానాన్ని అలంకరిస్తుందని తెల్పారు చైనా ఆఫ్రికా ఖండంలోకూడా తన పలుకుబడిని విస్తరించటానికి ప్రయత్నిస్తున్నదనీ, పాకిస్తాన్ జలాంతర్గాములను సంపాదించ యత్నిస్తున్నదని ఆయన తెల్పారు.

రేవుల అభివృద్ధి పథకాలు

చతుర్థ పంచమ ప్రణాళికలలో చేర్చే సూచన

చతుర్థ, పంచమ ప్రణాళికలలో రేవుల అభివృద్ధిపథకాలు చేర్చబడతాయని కేంద్ర నౌకా నిర్మాణశాఖమంత్రి శ్రీ రాజ్ బహదూర్ నిన్న ఇక్కడ వక్కాణించారు. అధునిక పద్ధతితో రేవుల అభివృద్దికి ప్రాధాన్యం ఇవ్వబడుతుందని మంత్రి తెలియ జేశారు.

మన రేవులనుండి ఇతరదేశాలతో వ్యాపారం రాకపోకలు దినదినాభివృద్ధి పొందుతున్నందున వీటిని అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతైనా కలదని మంత్రి చెప్పారు.

మద్రాసు రేవులో పదహారులక్షల రూపాయల ఖర్చుతో నిర్మించిన రెండంతస్థుల ట్రాన్‌సిట్ షెడ్ మంత్రి ప్రారంభోత్సవం జరిపారు.

మల్టికాంప్లెక్సు — MULTICOMPLEX

ఇది అశ్వగంధ, అమృత, అభ్రక వస్తుసముదాయముతో తయారింపబడిన ఆయుర్వేద ఇంజక్షను.

జీర్ణకోశమునకు సంబంధించిన వ్యాధులు :— అనగా అరుచి, నోటిపూత, గొంతుపూత, ప్రేగుకు సంబంధించినపూత, కడుపుబ్బరము, ఆమ్లపిత్తము, అతిసారము, శూల మొదలగువానియందు వాడతగినది.

నరములకు సంబంధించిన వ్యాధులు — అనగా కాళ్లచేతుల చివరి భాగములయందు చురుకులు, పోట్లు, తిమ్మెరలు, తలనొప్పి, నిస్త్రాణ, నిక్కాక, దడ, ఆయాసము, నిదురపట్టకపోవుట మొదలగు వానిని అద్భుతముగా నివారించును.

చర్మవ్యాధులు :— దురదతో కూడిన, కూడనటువంటి చర్మవ్యాధులు, పైత్యపు గాదర మొదలగు వానిని రూపుమాపును.

నేత్రవ్యాధులు :— కండ్లదురదలు, చూపుమందగించుట మొదలగు వానియందు వాడితగినది, ఏ వ్యాధి నుండియైనను కోలుకున్నవారు బలమునకు, వ్యాధి నిరోధించి శక్తి పెంపొందించుటకును వాడవచ్చును.

డోసు :— 1 మి.లి. మొదలు 2 మి.లి. వరకు కండరములోనికి రోజుమార్చి రోజుగాని వైద్యసలహా ననుసరించి ఇవ్వవలెను. 10 మి. లి. వయల్సురో సప్లయి చేయబడును. — రు. 3-50

ఇండియన్ మెడిసన్ హౌస్
గవర్నర్‌పేట విజయవాడ-2.

[6 వ పేజీ తరువాయి]

13. ఆధునిక పద్ధతులపై రోడ్ల అభివృద్ధి సాధింపబడేందుకు బడ్జెట్‌లో ప్రత్యేక నిధిని కేటాయించాలి.

14. 1961 – 81 సంవత్సరాలకై రాష్ట్ర వ్యాప్తంగా సాగవలసిన రోడ్ల అభివృద్ధి ప్రణాళికలకై ప్రత్యేక నిధుల కేటాయింపు జరగాలి.

15. జిల్లా పరిషత్తులకు యిచ్చే రోడ్డు ఫండ్ విషయంలో ప్రాంతీయరహదార్ల రిపేరీనిమిత్తం ప్రత్యేక శ్రద్ధ వహించి నిధుల కేటాయింపు జరగాలి

16 పంచదార పరిశ్రమాభివృద్ధికి యిచ్చే సెస్సును పరిశ్రమప్రాంతాలలో రోడ్ల నిర్మాణానికి వెచ్చించాలి.

17. స్థిమితమై ప్రజలకు వుపయోగాన్ని అందించే ప్రణాళికా విజయాల అనుభవంమీద పన్నులను పెంచుతూ రోడ్ సెస్సు లాండ్ రివిన్యూ మోటారు రవాణా శకటాలపై పన్ను పెద్ద పథకాలపై టోలు పన్ను వసూలులాంటివి జరుపబడాలి.

18 మోటారు రవాణా పై పన్నులు కనీసం నాల్గవ వంతైనా తగ్గించాలి

19. బండ్లపై వసూలు చేయబడే సర్ చార్జి పన్నులో సగం వసూలు చేయబడుతూండటం రద్దు చేయబడాలి.

20. ప్రాంతీయంగా వసూలు చేయబడే ఆక్ట్రాయి పన్ను మునిసిపాలిటీ పన్నులు రద్దుపరచి మోటార్ల విడిభాగాలకు టైర్లకు సంబంధించి ఇంతవరకు ఎట్టి ప్రాంతీయ పన్నులు వసూలు చేయకుండా చూడాలి.

21. ట్రక్కు – ట్రయిలరు వాడకాన్ని అధిక బరువుల మోసేబండ్ల వాడకాన్ని ప్రోత్సహించేందుకు పన్నుల చట్టంలో ఉచితమైన రిబేటు ఏర్పరచాలి.

22. రాష్ట్రంలోని మోటారు పన్ను చట్టాన్ని పై సలహాల ననుసరించి సవరించి అనువర్తింపు చేయాలి.

23. ఆటోమొబైల్ నిర్మాణావకాశానికి కల్గే అవరోధాలు తొలగించేందుకు విదేశ మారక ద్రవ్యవిధానములో గాని, బండ్లకొనుగోలు వాడకందార్లకు అప్పుల ఏర్పాటు విధానములోగాని, మోటారు పన్నుల విధానంలో గాని, ఉచితమైన మార్పులు చేయాలి.

24. హైరు పర్చేజి ఏర్పాటుచేసే కార్పొరేషన్‌ల నిర్మాణంలోగాని హైరు పర్చేజి చట్టం అనువర్తింపు జరిగేటప్పుడుగాని, వాయిదాలు చెల్లించటంలో జాప్యం జరిగేటప్పుడు బండ్లు తిరిగి లాగుకొనే అలవాటుకు స్వస్తిచెప్పి ప్రత్యామ్నాయ పద్ధతులపై వసూలు విధానంరూపొందించాలి.

25. రాష్ట్రంమొత్తం ఒకే పర్మిట్టుపై సరుకుల రవాణా బండ్లునడిపే ఏర్పాటు చేయాలి.

26. అతిత్వరలో రాష్ట్రాంతర రవాణా సౌలభ్యాన్ని రాష్ట్రాలమధ్య స్థాపించేందుకు రాష్ట్రాంతర రవాణా సంస్థ చర్యలు తీసుకుని దూరప్రాంతాల రవాణాకు అవకాశాన్ని ఏర్పరచాలి.

27. రాష్ట్రాంతర రవాణా సంస్థవారికి అధికారాలు జాస్తి చేసి రోడ్డురవాణాభివృద్ధికి దోహదము కలిగించాలి.

28. ప్రయాణీకుల రవాణాలో జాతీయకరణ జరుగరాదు.

29. సరకులరవాణా జాతీయకరణ కార్యక్రమాన్ని రాబోవు పదిసంవత్సరాలదాకా తలపెట్టరాదు.

30. ప్రభుత్వంలో అభివృద్ధి పథకాల పరిశీలనకై రోడ్డురవాణా శాఖలోప్రత్యేకసిబ్బందితో ఏర్పరచిన పరిశీలనాశాఖ వుండాలి.

అంతేగాక

రోడ్డు- రైలుసమన్వయ సహకారము:-

సరకుల వినియోగదారుని అభిమతానుసారముగా రవాణా సాగించేందుకు రైలు రోడ్డు రవాణా రంగాలలో సేవాధర్మం ప్రాధాన్యంగా వినియోగదారుని వీలుకు తగ్గట్టు తక్కువరవాణా ధరలు ఏర్పరుపబడాలి.

మరియు అట్టి నిర్ణయాన్ని చేయబోయే ముందు ఛేంబర్ ఆఫ్ కామర్సువారి సలహా ననుసరించి నడపటానికి సంప్రదించాలి.

రైల్వేరవాణా:- మంచిరోడ్లు వుండి రోడ్డు రవాణా సౌలభ్యంగా వినియోగదారునకుఏర్పడి వున్న ప్రాంతాలలో అభివృద్ధి పథకాలంటూ సొమ్ము ఖర్చుచేయక రోడ్డురవాణావల్ల పొదుపుగా రవాణాసర్వీసు సాగి ప్రాంతాలలో రైల్వే రవాణా సౌకర్యాలు క్రొత్తగా సాగించటము జరగాలి. ఆవిధంగా ప్రజల సౌకర్యాన్ని పెంచేందుకు రైళ్ళ వేగంతోపాటు, బోగీల కెపాసిటీ పెంచి దబ్బాల సరఖ్య హెచ్చించి ఖాళీగా కూడున్న వ్యాగన్లుగాని ప్రయాణీకుల పెట్టెలుగాని, త్రిప్పవేంట నడపకుండా రద్దీని సర్వేజరిపి ఎప్పటికప్పుడు అవుసరమయ్యేఏర్పాట్లుచేయాలి. రైల్వేలలో కార్పొరేషన్ సర్వీసు ఏర్పాట్లు కూడా గమనింప బడవచ్చు సలహాస్థాయీ సంఘాలను ఏర్పరిచి ఒకదానిద్వారా ప్రణాళికా రచనయున్నూ రెండవదానిద్వారాప్రణాళికా ఆచరణలో పర్యవేక్షణయున్నూ సాగించాలి.

* * *

విజయవాడ డి॥ మునసబు కోర్టులో—

A 20 S. 357 / 49 E. P. 366 / 63

Between :-

Chinta Bapamma - D. H. R.

and

Katta Chalamaiah being minor by next friend Nalabothu Veeraiah } J. D R.

యీ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టువారి యెదుట ది 24-2-64 న బహిరంగముగా వేలం కాబడును కావలసినవారు ఆరోజున పాడుకొనవచ్చును.

—: యిస్థిరాస్తి షెడ్యూలు :—

కృష్ణా డి॥ నందిగామ స॥రి॥ వారి ఇలాకా నవాబుపేట గ్రామం తాలూకు డి॥ నెం 2561/2 రు గల యె 3-76 ట్లు. J. D. R కు సర్వ సంపూర్ణ హక్కుభుక్తములుగల శేరీ మెరక భూమికి హద్దులు:-

తూర్పు:- సర్కారువారి పోరంబోకు

దక్షిణం:- జె. డి. ఆర్. తాలూకు భూమిన్నీ, చింతా పెదవెంకయ్యవగైరా.

పడమర:- జె డి. ఆర్. తాలూకు మరియొక భూమి.

ఉత్తరం:- సర్కారు డొంక.

యీ హద్దుల మధ్యస్థమయిన డి॥ నెం 256/2 గల యె 3-76 ట్లు శేరీమెరకభూమి.

అప్‌సెట్ ప్రైజు రు 1880/-

సత్తిరాజు వెంకట సుబ్బారావుగారు,
M. A. LLB.
డి. హెచ్. ఆర్ తరపు అడ్వకేట్, విజయవాడ-2.

జగ్గయ్యపేట లారీ ఓనర్సు ఎసోషియేషన్

ది 2-2-1964 తేది సాయంత్రం నాలుగు గంటలకు జగ్గయ్యపేట లారీఓనర్సు అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశము ఉపాధ్యక్షులు శ్రీ గుండా సుబ్రహ్మణ్యం గారి అధ్యక్షతను సమావేశమయినది. ప్రత్యేక ఆహ్వానము మీద కృష్ణా జిల్లా లారీఓనర్సు అసోసియేషన్ కార్యదర్శి పెనమకూరు కేశవరావుగారు సదరు సమావేశములో పాల్గొనిరి.

శ్రీ కేశవరావుగారు తమయుపన్యాసములో లారీయజమానుల నెదుర్కొనుచున్న అనేకసమస్యలమీద యుపన్యసించిరి. ముఖ్యముగా స్టేట్ క్యారియర్ పర్మిట్లు, ఓవర్ లోడింగు, పోలీసు కేసులు, సర్టిఫికేట్ ఆఫ్ క్రెడిట్లను గురించి విపులముగా మాట్లాడిరి. ఓనర్లందరు ఐకమత్యముతోను, సామరస్యముతోను మెలగినచో, అన్ని విషయములు సులభముగా పరిష్కరించ వచ్చుననియు తమ సమస్యల పరిష్కారమునకు జిల్లాలోని ఓనర్లందరు సమిష్టిగా పనిచేయవలెనని యుద్బోధించిరి. లారీఓనర్లందరు కృష్ణా జిల్లా లారీ ఓనర్ల సంఘములో సభ్యులుగా చేర వలసినదిగా కోరిరి.

తదనంతరము ఈ క్రింది తీర్మానములు ఏక గ్రీవముగా ఆమోదించబడినది.

(1) ఓవర్ లోడు కంట్రోలు చేయుటలో కృష్ణాజిల్లా లారీఓనర్సు అసోసియేషన్ వారితో అన్ని విధముల సహకరించుటకు తీర్మానించబడమైనది.

(2) లోడింగ్ కెపాసిటీని 8 టన్నుల వరకు పెంచుటను గురించి కృష్ణాజిల్లా లారీఓనర్సు అసోసియేషన్ వారు జరుపు కృషితో పూర్తిగా సహకరించుచు ట్రాన్సుపోర్టు మినిష్టరు గారైన శ్రీ. బి. వి. గురుమూర్తి గారి వద్దకు రాయబారము వెళ్ళుటకు ఏకగ్రీవముగా తీర్మానించబడమైనది.

(3) కృష్ణాజిల్లా లారీఓనర్సు అసోసియేషన్ లో లారీఓనర్సు నందరిని సభ్యులుగా చేరవలసినదిగా కోరుతూ తీర్మానించబడమైనది.

తమిళనాడు లారీ ఓనర్స్ ఫెడరేషన్

గత పదిసంవత్సరముల నుండి మద్రాస్ రాష్ట్రంలో ఓనర్లకు గాని, డ్రైవర్లకు గాని, మోటారు వెహికిల్సు చట్టము అందుకు సంబంధించిన రూల్సు తెలుసుకునేందుకు వీలుగా ప్రభుత్వపు పుస్తక విక్రయశాలలో మోటార్ చట్టమునకు సంబంధించిన పుస్తకములు సక్రమముగా అమ్మబడ లేదు. పోనీ ఎప్పటి కప్పుడు మార్పుచెందే రూల్సుగాని, శిక్షనులుకుసంబంధించిన మార్పు సమాచారం తెలియజేసే స్లిప్పులు కూడా అమ్మకానికి సిద్ధంగా లేవు. అందుచేత తమ వ్యాపారాన్ని నిత్యజీవితంలో చట్టబద్ధంగా నడిపే సావకాశంలేక పరిశ్రమదారులు ఎన్నో రకాలుగా బాధింపబడటం గమనింప దగింది. కాబట్టి ప్రభుత్వం వారు గమనించి చెక్ పోస్టుల వద్ద వుండే అధికారులకుతగిన విధంగా చట్టాన్ని పనివారికి, ఆపరేటర్లకు తెలియపరచే అవకాశాన్ని కలిగిస్తూ తప్పులను తగ్గించేందుకు కఠిన శిక్షల ద్వారా బాధించే విధానంగాక చట్టాన్ని విడమరచి బోధించే పద్ధతిని గుర్తించే యేర్పాట్లు చేయాలి.

దారిలో పరిశీలనాధికారులు బండ్లను ఆపి దాని తాలూకు రికార్డులను 'సీజ్' చేసినప్పుడు రసీదు యిచ్చే అలవాటు చాల తక్కువగ కనిపిస్తున్నది. 289 జి. వో. లో చెప్పబడిన విధంగా ప్రతి ఆపరేటరునకు పరిశీలనా కాలమందు రికార్డులు చూపనిచో, అట్టివి చూపేందుకు తగిన అవకాశాన్ని యివ్వవలసి వుంటుందని అధికారులు మరచిపోవడం మంచిది కాదు. రికార్డులు ఆఫీసులలో దాఖలు చేసినప్పుడు రశీదులు యిచ్చే అలవాటు చాల తక్కువగాఅనుసరించబడటం వలన, దారిలో పరిశీలనాధికారులకు, ఆపరేటర్ల వల్ల యివ్వబడే హామీ మాత్రం చాలునని ప్రభుత్వం తమ అధికారులకు తెలియజేయడం ఎంతేని అవసరం. ముఖ్యంగా ప్రాంతీయ రవాణాధికార్లు తమ ప్రాంతంలో నివసించి రవాణా వ్యాపారం సాగించే పరిశ్రమదారులను కలుసుకొని, వారి కష్టసుఖాలు గమనించి పరిశ్రమ ఒద్దిక చెడకుండా ప్రభుత్వం అలక్ష్యపడకుండా వ్యాపారం నడిచే పద్ధ గుర్తించటానికి ప్రయత్న లోపం చాలకనిపిస్తుంది.

దీన్ని ప్రభుత్వంవారు ముఖ్యంగా గుర్తించాలి.

పదేపదే ప్రభుత్వానికి విన్నవించు చున్నప్పటికి చట్టంలో ఎప్పటి కప్పుడు సర్ చార్జీ సర్టిఫికేట్టులు యివ్వవలసినట్లుగా చెప్పబడినప్పటికి ఈ నాటికి బ్రేక్ ఫిట్ నెస్ కాలమందు సర్ చార్జి క్లియరెన్సు సర్టిఫికేట్లు కోరబడటం చాలవిచారకరమైన విషయం. దీనివల్ల ఆపరేటర్లు తమఉచితమైన పాత్ర ప్రతిష్ట కోల్పోయి మధ్య మనుషుల చేతులలో పడి నానాయిబ్బందులు పడుతున్నారు. కొన్ని కొన్ని చోట్ల బండ్లు లేకుండానే బ్రేక్ ఫిట్ నెస్ సాగుతూవుంటే మరి కొన్ని చోట్ల కొంతమంది ఇన్స్పెక్టర్లు పైకి అల్లర్లు సాగించి మధ్యమనుష్యులద్వారా లోపాయకారి వ్యవహారం సాగించటం గమనింపదగింది. రీజినల్ ట్రాన్సుపోర్టు ఆఫీసులలో బ్రేక్ నిమిత్తం

(తరువాయి 25 వ పేజీలో)

(23 వ పేజీ తరువాయి)

గాని, రిజిస్ట్రేషన్ నిమిత్తంగాని వచ్చేమోటారు బండ్లు నిలిపేందుకు తగినస్థలం లేనందున చాలా యిబ్బందులకు గురి అవుతున్నారు. అందరికి అందుబాటులో ప్రభుత్వస్థలంలో, పరిశ్రమదారుల సహాయంతో, సహకారంతో, ప్రభుత్వం భవన నిర్మాణానికి పూనుకోవటం అత్యవసరం.

ఓవర్ లోడింగు విషయంలో డ్రయివరులతోపాటు, ఓనర్లు, ఓనరులతోపాటు సరకుదారులు లేక ప్రయాణీకులు బాధ్యులవడాన్ని ప్రభుత్వం గుర్తించటం అధికమయిన వత్తిడి,శ్రమ బాధ్యత ఆపరేటరులపై రుద్దటం సరిగ్గాలేదు. ప్రభుత్వం శ్రద్ధవహించాలంటే ఓవర్ లోడును సమూలంగా తొలగించాలంటే 72, 73 శెక్షనులలో చెప్పబడిన విధానాన్ని తూ చా తప్పకుండా అనుసరించి అనువర్తింపజేయాలి.

ఓవర్ స్పీడు విషయంలో డ్రయివరులపై మాత్రమే సరియైన శిక్షణ కార్యక్రమం అమలు పరచడంవలన లైసెన్సులు యిచ్చేటప్పుడు మంచి అలవాట్లకు అనుసరింపు కలిగినవారినే ఎన్నుకొని లైసెన్సులు యివ్వడం, వారికి సంపూర్ణ శిక్షణావకాశం కల్గించడం ముఖ్యం.

1960 మోడల్ వరకు స్పీడోమీటర్ల విషయంలో ప్రభుత్వం కొంత ఉదితంగానే వ్యవహరించారు. సరియైన స్పీడోమీటరు కేబుల్స్ మార్కెట్‌లో లేకపోయినందున అన్నిరకముల మోటారుబండ్లకు ఈ కొరత తీరటం లేదు. ప్రభుత్వం దీన్నిగుర్తించి స్పీడో మీటర్లు, స్పీడోమీటర్ల కేబుల్స్ తయారు చేసే చిన్న తరహా పరిశ్రమలను స్థాపించాలి. అంతవరకు ప్రభుత్వం స్పీడో మీటర్ల విషయం లో మోటారుబండ్లకు లేవన్న సాకుగా శిక్షలు విధించడం మానుకోవాలి. మద్రాస్ రాష్ట్ర మందలి బస్ సర్వీసులలో ప్యాసెంజరులను తీసుకుపోయే యేర్పాటులో, వారి స్వంతసామానులుగాక కిరాయిసామానుల మోత అధికంగా సాగుతున్నందున పబ్లిక్ క్యారియర్ బండ్లలో పోటీ తప్పలేదు. పరిశీలనాధికారులు దీనిని అరికట్టేందుకు ప్రయత్నించాలి. గవర్నమెంట్ వారి ఉత్తర్వు 2010 దాఖలా గనునిక వల్ల లారీలకు కిరాయిలు మాట్లాడే 'బ్రోకరేజి' పద్ధతికి కొన్ని కొన్ని నిబంధనలమధ్య ప్రభుత్వంవారివల్ల లైసెన్సులు పొందినట్టివారు మాత్రమే పనిచేయవలసి వుండటం వారిపనిని గుర్తించేందుకు తగినట్టుగా వారు లెఖ్ఖలు తయారుచేసి, అధికారులకు చూపించడం జరుగవలసివుంది. అట్టివారి కార్యకలాపాలనే అటు ప్రభుత్వంవారు, యిటు ఆపరేటర్లు గుర్తించి సాగనివ్వాలి. ప్రయివేట్ క్యారియరు విషయంలో ఆయిల్ ట్యాంకర్లకు యితర సరుకుల మోతకు,లారీలకు ఆర్. యల్. డబ్ల్యు. 12 టన్నులు యివ్వడం వలన పబ్లిక్ సర్వీసు చేసే లారీలతో కాంపిటీషన్ సాగుతున్నది. దీనివలన ప్రభుత్వానికి ఎక్కువ చెల్లించి, నిజాయితీగా వ్యాపారం జరిపే అనేకమంది ఇబ్బందిపడుతున్నారు. ప్రభుత్వం దీనిని ముఖ్యంగా గుర్తించి,తగినచర్య తీసుకోవాలి మద్రాస్, ఆంధ్రపర్మిట్లుగల బండ్లకు, రెన్యువల్ నిమిత్తం పర్మిట్లు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి సకాలంలో పంపినప్పటికి రెన్యువల్ నమోదు చేసేటప్పుడు రెన్యువల్ చేసిననాటినుండే తారీఖు వేస్తున్నారుకాని.పర్మిట్ ఐపోయిన నాటినుండి కంటిన్యూయేషన్ యివ్వడంలేదు. ప్రభుత్వాలు రెండూ దీనిని గుర్తించి తగిన సదుపాయం కలిగించాలి.

ఆపరేటర్లను డ్రైయివర్లను తగినట్లుగా పరిశీలనాధికారులు గుర్తించడంలేదు

చాలామంది ఆపరేటర్లు, డ్రయివర్లు, చదువు లేని వారగుటవలన మోటారుబండ్ల చట్టంగాని, దానికి సంబంధించిన రూల్సుగాని అదేవిధంగా సేల్సటాక్సు చట్టంక్రింద అధికారం పొంది, పరిశీలనలు జరిపే అధికారులు యొక్క అధికారాలుగాని గుర్తెరగకుండా ప్రవర్తించడం కద్దు. చట్టాన్ని పరిశ్రమ యందలి అందరికి రకరకాల 'పబ్లిసిటీ' ద్వారా అందజేయ వలసిన బాధ్యత ప్రభుత్వం విస్మరించినందున ప్రజాస్వామిక పాలనా విధానంలో ఈనాటి దేశపరిస్థితుల మధ్య ప్రభుత్వ యంత్రాంగమందు పనిచేసే పాలకులు ఆపరేటర్లపట్ల, పనివారిపట్ల దురుసుతనంతో గాక, మంచిగా సాధుతనంతో విషయ సేకరణ చేయడం నేర్చుకోవాలి. దురుసుతనం ప్రదర్శించే అధికారులకు కంగారులో ఎదుటివారు యిచ్చే సమాధానములు అవకతవకగా వుండి వాస్తవాన్ని పలురకాలుగా మార్చివేస్తాయి. ఒకనాటి క్లీనర్, కొన్నాళ్ళ అనుభవంతో ఓనర్ గా మారడం మోటారు బండ్ల చరిత్రలో అతి సామాన్యంగా చూస్తున్నాము. వీరినందరిని ఉత్సాహం చెడకుండా పరిశ్రమకు పనికి వచ్చేట్టు తగిన విధంగా విద్యాబోధన, విషయబోధన చేయవలసిన బాధ్యత జాతీయ ప్రభుత్వ కార్యకర్తలపైన పాలనా యంత్రాంగమందలి అధికారులపైన, ఎంతేని వున్నది- ఏయే సరకులు ఏ ఏ పద్ధతిని ఏఏ ప్రదేశాలకు ఏఏ నిబంధనల మధ్య యేవిధంగా ఎలాంటి ప్రవర్తనలోనూ చేరవేయాలో అన్న విషయాన్ని రవాణా శాఖాధికారులుగాని పౌరసంబంధ శాఖాధికారులు గాని తెలియజేయాలి. చట్టాలను అనువర్తింప జేయాలంటే ప్రజాప్రతినిధులమని చెప్పుకునే శాసనసభ్యులు ఆమోదముద్ర వేయడం కాదు. ప్రజల కెంతవరకు తమ పరిపాలనా విధానం అర్థమైందో తెలుసుకుని, ప్రజాభిప్రాయ సేకరణచేసి పూర్వాపర విచక్షణకు విజ్ఞుల సదభిప్రాయం సేకరించి అనువర్తింప చేయాలి. ఈ విధంగా చేసిననాడు పన్నులయొక్క వేతకుగాని అక్రమ రవాణాకు గాని వీలుండదు.

సేల్సటాక్సు చెక్ పోస్టులవద్ద ఏ విధమైన లోపాన్ని, యివ్వవలసిన వివరాల సందర్భంలో అధికారులు గుర్తించినప్పటికి లారీలలోని సరుకును దించి రవాణా చేసే లారీఆపరేటర్లను యిబ్బందులకు గురిచేస్తున్నారు. ఇలాంటి చర్యతప్పుగా యీ మధ్య మద్రాస్ హైకోర్టు తీర్పునిచ్చింది. లారీఆపరేటర్లకు సేల్సటాక్సు డిపార్టుమెంటు అధికారులు ఏఏ వివరాలతో బిల్లులను తీసుకురావాలో, ఎలాంటి సరకులకు బిల్లులు కావాలో మొదలైన వివరాలు తెలియజేయుడం అత్యవసరం.

రాష్ట్రాంతర రవాణా రూట్లపై సరకుల చేరవేతకు పూనుకునే లారీఆపరేటర్ల విషయంలో ఈ విషయం అత్యవసరమని ప్రభుత్వానికి తెలియజేయబడింది. సరుకు పంపేవారు, సరుకు తీసుకునేవారు దగ్గరవుండరు. లారీలోని సరుకు అంత రాష్ట్రంలో కొన్ని వందలమైళ్ళు సాగివచ్చిన తర్వాత మరొక రాష్ట్రం ప్రవేశించ బోయే ముందు ఉత్పన్నమయ్యే అన్ని రకముల బాధలకు ముఖ్యంగా ఆపరేటరు గురియై నష్టపడతాడు. కాబట్టి ప్రభుత్వం తగిన పరిరక్షణ కల్పించాలి.

మోటారు బండ్ల పన్ను వసూలు హెచ్చుపెట్టుబడికి మూలసూత్రం.

ఇతర రకముల రవాణా సాధనాలకంటే రోడ్ రవాణా ముఖ్యంగా మోటారు రవాణాపై వసూలు చేయబడే సొమ్ము చాలవరకు ప్రభుత్వ దృష్టిలో వ్యాపారాలపై సాగేపన్నువిధానంలో సాగినడవటం గమనించదగింది. కొన్ని కొన్ని దేశాలలో మోటార్ రవాణాను విలాసా చిహ్నంగా గుర్తించడం వలన సాంఘిక జీవితంలో సాగించే వ్యాపారంగా అభివర్ణించబడి అవసర జీవితాలకు దూరంగా గుర్తింపబడి అత్యధికమైన పన్నులకు గురిచేశారు ఈనాడు భారత దేశంలో యింకా మోటారు రవాణా విలాస జీవిత లక్ష్యం క్రింద మారనప్పటికి మరొకనాటికైనా కాగతప్పదనేశాంబోలు పన్నులు అధికంగానే వేశారు. పెరుగుతున్న ప్రపంచంతోపాటు సాగుతున్న ప్రణాళికాభివృద్ధికి ప్రజాజీవితంలో అత్యవసర సాంకేతికంగా మోటారు రవాణా సాగవలసివుంటుందన్న యదార్థాన్ని అందరు గుర్తించాలి.

కొన్ని దేశాలలో మోటార్ రవాణాను విలాస విశేషం క్రింద గుర్తించినప్పటికి పన్ను విధించేటప్పుడు, విధింపబడేవారి ఆర్థిక, సామాజిక, సౌష్ఠవతను నిర్ధారణ ప్రమాణం క్రింద తీసుకొని పన్నువిధానం సాగింది. బ్రతుకు తెరువుక్రింద మోటారు నడిపే వారికి ప్రవర్తనా నిబంధనావళితోపాటు పన్నువసూలు తగ్గింపుగూడా జరిగింది. ఈలాంటి ఉదార భావనే సామాజిక సంక్షేమ విధానంలో భారతదేశంలో సాగవలసి వుంటుందని చెప్పాలి. పరిశ్రమగా నడిపే మోటారుబండ్ల విషయంలో పరిశ్రమ యందలి పెంపుదలలోని అవకాశాన్ని గమనించి ప్రభుత్వం పన్నువిధానం యేర్పరచాలి. అంతేకాని, ప్రభుత్వం ఆవశ్యకత కలిగి ధనసేకరణకు పూనుకొన్నప్పుడెల్ల, పన్నులపెంపకం సాగించరాదు జాతీయరహదారులపై నడపబడే బండ్లకు పన్ను విధానంలో హెచ్చుపన్నులు అమలు జరపడం, వానిని టోల్ గేట్లద్వారా వసూలు చేయడం సబబే అనవచ్చు. కాని ఈటోల్ గేట్ల వద్ద అధికారుల ప్రవర్తనలో అనవసర ప్రకాలహరణ అవినీతి పద్ధతులు సాగటం వలన పాలనాయంత్రాంగంలో ప్రమేయు పరిశీలన ప్రజల గోడుతో కలసి టోల్ గేట్ల రద్దు వాంఛింపబడింది. మోసేబరువును, చేరవేసే మనుష్యులను తిరిగే దూరాన్ని ప్రాంతీయ ప్రాధాన్యాన్ని రోడ్ల పరిస్థితిని అభివృద్ధి ప్రణాళికలను దృష్టిలో పెట్టుకొని పన్నువిధానం యేర్పరుపబడాలి. అసలు భారతదేశంలో కొన్నికొన్ని ప్రదేశాలలో ప్రత్యేకమైన పన్నుల అదనపు చెల్లింపుతో అధికమైన సౌలభ్యాలకు లోనయ్యే బండ్లు నడుపుకునే సావకాశాన్ని పెట్టుబడి పెట్టగలిగి, పరిశ్రమను సౌష్ఠవంగా నిలపగలిగే వారికి వీలుగా యేర్పరచడంవల్ల గూడా పన్నువసూలు అధికంగా సాగింపవచ్చును. అట్టివారి మోటారు బండ్లపై అధికపన్నుల చెల్లింపుగురుతును తెలియబరచే యేర్పాటు నమోదు చేయబడవలెను. ఇట్టిరవాణాను బండ్లను నడిపే ఆపరేటర్లు వారి వసతి ప్రకారం, వీలుప్రకారం నడుపుకొనే అవకాశాన్ని కలిగియుండుటకు ఉద్దేశింపబడి చట్టబద్ధం చేయబడుట ఉచితం.

కొత్త రైల్వే మండలం

అఖిలపార్టీ సంఘం ఆందోళన ప్రారంభం!

మధ్యప్రాచ్య రైల్వే మండలాన్నిగురించి ఆందోళన జరపడానికి ఏర్పడిన అఖిలపార్టీ సంఘము తన పనిలో ముందుకు సాగుతున్నది.

సంఘం కార్యదర్శి శ్రీ సంజీవనారాయణం సాధ్యమయినంత త్వరలో సికిందాబాదు ప్రధాన కార్యస్థానంగా విజయవాడ, గుంతకల్, సికిందాబాదు, షోలాపూరు ప్రాంతాలతో మధ్యప్రాచ్య రైల్వేమండలం ఏర్పాటుకు తక్షణం చర్యలను తీసుకోవలసిందిగా భారత ప్రభుత్వాన్ని కోరుతూ సమావేశాల్లో తీర్మానాలు చేయాలంటూ జిల్లా పరిషత్తులూ, పంచాయితీ సమితులు, పురపాలక సంఘాలు మండలులూ సంఘా లన్నిటికి సర్క్యులరు పంపారు.

—:o:—

గుంతకల్లు-మదరాసు మధ్య 25 డీసెలింజన్లు!

తిరువేండ్రం, డిసెంబరు 28.

గుంతకల్లు-మదరాసు మధ్య ప్రస్తుతం 25 డీసిల్ రయిలింజనులు నడుస్తున్నాయని రైల్వేల ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి యిక్కడ వెల్లడించారు.

ఒక్కొక్కటి 2600 హార్సుపవరు శక్తిగల ఈ డీసెలు ఇంజనులు మూడువేల టన్నులవరకు లాగగలవనీ, స్టీమ్ ఇంజన్లు 1500టన్నులు మాత్రమే లాగుతున్నాయనీ విలేఖరుల గోష్టిలో మాటలాడుతూ మంత్రి విశదం చేశారు.

రైల్వే మండలాల పునర్విభజనను ప్రస్తావించి, ఈ విషయం యింకా పరిశీలనలోనేవున్నదనీ త్వరలో వాటి సంఖ్యను ఒకటి, రెండు వరకు హెచ్చించేవలసి రావచ్చునని ఆయన చెప్పారు. ఆ పని జరిగినప్పుడు దక్షిణరయిల్వే లో కొంతభాగాన్ని కొత్తమండలంతో చేర్చవలసి వస్తుందన్నారు.

దక్షిణమండలంలో పనిభారం ఇతర మండలాలకంటె అధికమనీ, దానిని న్యాయమయిన స్థాయికి తేవలసివున్నదని తెలిపారు.

కర్నూలు జిల్లాలో బస్సురూట్ల జాతీయంచెల్లదు

మోటారు అపరేటర్లు వేసుకున్న 11 అప్పీళ్ళను అంగీకరిస్తూ ఈ పథకాలు మోటారు శకటాల చట్టంలోని అంశాలకు అనుగుణంగా లేవని సుప్రీంకోర్టు విశదం చేసింది.

ముఖ్యమంత్రి పక్షపాతబుద్ధితో, వ్యక్తిగత ద్వేషంతో వ్యవహరించినట్లు అప్పీలుదార్లు చేసిన ఆరోపణలు అసత్యమని నిరూపించే ఆధారమేదీ లేదని కోర్టు భావించింది.

ఈపథకాలుతాలూకు ముసాయిదాలు మొదట 1962 నవంబరు 29వ తేదీ అధికార గెజిట్‌లో ప్రకటింపబడ్డాయి. రాష్ట్ర రవాణామంత్రి వాటిపై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి 1963 ఫిబ్రవరి 12వ తేదీన ఆ పథకాలను ఆమోదిస్తూ ఒక ఉత్తర్వు చేశారు. నికరంచేసిన పథకాలను ఆ తేదీ నాటి అసాధారణ గెజిట్‌లో ప్రకటించారు.

తర్వాత పెక్కుమంది మోటారు అపరేటర్లు ఈ పథకాలనుపద్దుచేయాలంటూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రిట్ పిటీషన్లు పెట్టుకున్నారు. ఆ పిటీషన్లను హైకోర్టు త్రోసిపుచ్చింది.

మోటారు శకటాల చట్టంలోని 68 సి సెక్షన్ ప్రకారం రాష్ట్రరోడ్డు రవాణాసంస్థ అభిప్రాయాన్ని తీసుకుని ఈ పథకాలను రూపొందించలేదని, ముఖ్యమంత్రి అభిప్రాయాలమీదనే వాటిని రూపొందించారని అపీళ్లు చేసుకున్న వారు ఆరోపించారు.

1962 ఫిబ్రవరిలో జరిగిన ఎన్నికల్లో తనకు, తనస్నేహితులు, అనుయాయులు, బంధువులకు వ్యతిరేకంగా పనిచేసిన రాజకీయ ప్రత్యర్థులపై దెబ్బతీయటానికి ఈ చర్యకు పూనుకున్నారని కూడా వారు ఆరోపించారు.

తీర్పుయిచ్చిన శ్రీ జస్టిస్ ఎస్. రాజగోపాల అయ్యంగార్ ముఖ్యమంత్రి ఈ ఆరోపణలను ఖండిస్తూ ఎఫిడవిట్టుసు దాఖలు చేసుకోలేదని, అయితే ఒక అధికారిమాత్రం ఎఫిడవిట్టును దాఖలుచేశారని తెల్పారు. అందువల్ల వారి ఆరోపణలు అసత్యమని నిరూపించే ఆధారం లేదని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం నడుచుకుంటున్నదనే ఆరోపణను రోడ్డు, రవాణాసంస్థ ఖండించినప్పటికీ జాతీయం చేయటానికి కర్నూలు పశ్చిమప్రాంతాన్ని మాత్రమే ఎందుకు ఎన్నుకున్నారో వివరింపబడలేదని ఆయన తెల్పారు.

1963 లో విమాన ప్రమాదాలు

మొత్తం 985 మంది మరణించినట్లు వెల్లడి

1963 సంవత్సరంలో ప్రపంచమంతటా 39 విమాన ప్రమాదాలుజరిగాయని, ఈ ప్రమాదాలలో 985మంది మరణించారని "ఫ్లైట్"పత్రిక ప్రకటించింది. ఈ ప్రమాదాలు అన్నీమామూలు

ప్రయాణీకుల విమానాలకు సంబంధించినవి. ఇతర శాకల విమానాలు ప్రమాదాలలో 158 మంది మరణించారు.

మొత్తంమీద 1963 లో విమాన ప్రమాదాలలో మరణించిన వారిసంఖ్య తక్కువేనని అంగీకరించాలి. విమానాలలో ప్రయాణంచేసిన ప్రతి 13,30,00,000 మంది ప్రయాణికులకు మరణించినట్లు తేలినవారిని పరిశీలించగా పదికోట్లమంది ప్రయాణికులకు ఒకరు వంతున కూడా మరణించలేదు.

1962 లో ప్రతి పదికోట్లమందికి ఒకరు వంతున విమాన ప్రమాదాలలో మరణించారు.

1963 లో బ్రిటన్‌కు చెందిన ఏ విమానం ప్రమాదానికి గురికాలేదు.

మధ్యప్రదేశ్ రోడ్డురవాణ పరిశ్రమ జాతీయకరణ

ఈ కార్యక్రమం మూడుసంవత్సరాలలో అమలు జరపడానికి అవసరమైన పథకం సిద్ధం చేయబడిందని రాష్ట్రప్రభుత్వ ఆర్థిక, అభివృద్ధి శాఖలు పరిశీలిస్తున్నాయనీ తెలియజేశారు.

రాష్ట్రప్రభుత్వం రోడ్డురవాణా పరిశ్రమను జాతీయం చేయడంలో బుద్ధిపూర్వకంగా ఆలస్యంచేస్తున్నదనే విమర్శలకు ఆధారంలేదనీ వచ్చే మూడేళ్ల కాలంలోనూ రోడ్డురవాణా పరిశ్రమను జాతీయం చేయడం పూర్తికాగలదనీ ఆయన అన్నారు.

శాసనసభ బడ్జెట్ సమావేశంలో 'గ్రామదాన్'ను చట్టబద్ధం చేసేందుకు అవసరమైన శాసనం, ప్రభుత్వపరిపాలనలో అవినీతి నిర్మూలనకు ఒక సంస్థను ఏర్పాటుచేసేందుకు అవసరమైన శాసనంకూడా ప్రవేశపెట్టనున్నట్లు ఆయన వెల్లడించారు.

కేంద్రప్రభుత్వం ఏర్పాటుచేసిన పద్ధతిలోనే రాష్ట్రప్రభుత్వంకూడా అవినీతి నిరోధకసంస్థను ఏర్పాటు చేయాలని శ్రీ మిశ్రా అన్నారు.

మద్యపాన నిషేధం నిబంధనలు సడలింపు విషయంలో శ్రీ టేక్‌చంద్ కమిటీ నివేదిక వెల్లడి అయేవరకూ వేచివుండవని ముఖ్యమంత్రులను కోరడంజరిగిందనీ మధ్యప్రదేశ్‌లో మద్య నిషేధవిధానంలో పెద్దమార్పు వుండగలదని తానుభావించడంలేదనీ ఆయన అన్నారు.

దేశం తొలిజెట్ శిక్షణ విమానం

మూడు, నాలుగు నెలల్లో బెంగళూరులో ప్రయోగం

భారతదేశం మొదటి జెట్ శిక్షణా విమానాన్ని 3, 4 నెలలు గడిచాక బెంగుళూరు నుండి ప్రయోగించనున్నది. దీనికి బ్రిటిష్ వైపర్ ఇంజన్లను అమరుస్తున్నారు.

ఇందుకుగాను ఇటీవల హిందూస్తాన్ విమాన కంపెనీ బ్రిటన్ వద్దనుండి తొలిజట్టు వైపర్ జెట్ ఇంజన్లను కొన్నది.

మార్చు – 2 శిక్షణవిమానానికి తన ఫ్యాక్టరీలోనే స్వంతజెట్ ఇంజన్‌ను తయారు చేయడం

టానికి కంపెనీ ప్రయత్నాలు జరుపుతున్నది. ఈ ఇంజన్‌కు హెచ్. టి. ఇ-300 అని పేరు పెడతారు.

జెట్ శిక్షణ విమానాన్ని ప్రవేశపెట్టటంతో ఇంజన్లు విస్తారంగా కావల్సి ఉంటుంది. అందు వల్ల కంపెనీ ఇతర శిక్షణవిమానాల ఉత్పత్తిని నిలిపివేయవచ్చును.

శిక్షణపొందేవారిని మొదట ఎక్కువ కాలాన్ని తీసుకునే పిస్టన్ ఇంజను విమానంలో పంపి తర్వాత జెట్ విమానాలలో శిక్షణ యిచ్చే పద్ధతి రద్దు చేయబడుతుంది. ఎందు కనగా బ్రిటిష్ ప్రోవాస్ట్ మాదిరి 'సరాసరి' జెట్ శిక్షణనుయిచ్చే ఈ క్రొత్త విమానాన్ని ఉపయోగిస్తే ఇన్ని శిక్షణాదశలు అనవసరం.

ప్రస్తుతం విమానబలాన్ని త్వరితగతిని విస్తరించటానికి భారత్‌కు విమాన చోదకులకు శిక్షణయిచ్చే వాంపైర్లు, హార్వర్డ్లపై ఆధార పడవలసి వస్తున్నది ఈ శిక్షణ విమానాల ఉత్పత్తి ఇప్పుడు జరగటంలేదు.

విమాన చోదకులకు శిక్షణ యివ్వటానికి బ్రిటిష్ రాయల్ విమానదళానికి జెట్ ప్రోవాస్ట్‌లు వున్నాయి. అమెరికన్లకు కూడా 'సరాసరి' జెట్ శిక్షణనుయిచ్చే శిక్షణా విమానాలు ఉన్నాయి.

భారీ నౌకల నిర్మాణం

ఖనిజాన్ని చమురునుకూడా మోసుకుపోగల భారీ నౌకల నిర్మాణానికి జయంతి నౌకా నిర్మాణ సంస్థకు భారతప్రభుత్వం అనుమతి నిచ్చిందని ఆ సంస్థ ఉపాధ్యక్షులు శ్రీ ఎం. తిరుమలరావు నేడు విలేఖరులకు తెలియజేశారు. 21 వేల టన్నుల శక్తిగల అట్టినౌకలు మూడు 1964 లో నిర్మించడానికి నిర్ణయమైందని, ఇవి జపాన్‌లోని మిత్సుబిషి నౌకా నిర్మాణ ఇంజ నీరింగు కంపెనీకి చెందిన నౌకా నిర్మాణ కేంద్రంలో నిర్మాణం కాగలవని వెల్లడించారు. ఈ జయంతిసంస్థ ఆరవ భారీనౌక 'కనిష్క జయంతి' నేడే జపాన్‌లో తమ ప్రతినిధికి నప్ప గించబడు తున్నదన్నారు. నాగసాకివద్ద ఇట్టి నౌకలు ఇప్పటికి ఐదు తయారయినవని, ఇది ఆరవదని, ఇంకా రెండు తయారుకాగలవని, చెప్పారు.

జాపనీస్ సంస్థ ప్రతినిధి శ్రీ కొదామాట్సుడుతూ ఈ వాహక నౌకలు భారతసరుకులను విదేశాలకు పరిచయం చేయడమేగాక చాలా విదేశీ ద్రవ్యాన్నికూడా ఆర్జించుతున్నవని అన్నారు.

వచ్చేనెలలో 54 వేల టన్నుల ట్యాంకరు సంపాదించడంతో మొత్తం 4 లక్షలటన్నులు మించినట్లు కాలదని శ్రీ తిరుమలరావు సూచించారు. జయంతినౌక పటాపగటున దు 45 లేక రు 50 లక్షల విదేశీద్రవ్యం అర్జిస్తున్న దన్నారు.

విజయవాడ ఒంగోలు మధ్య రైల్వేడీజిలు బండ్లు

ఒంగోలు రైల్వే ప్రయాణీకుల సంఘా ధ్యక్షుడు శ్రీ ఆర్. ఎస్. నరసింహారావు, ఉపా ధ్యక్షుడు శ్రీ జి. ఎస్. స్వామి, కార్యదర్శి శ్రీ ఎన్, పున్నారావుగార్లు సమర్పించిన విన్నతి

ప్రశ్నానికి సమాధానమిస్తూ, ఏప్రిల్ 1 వ తేదీ నుండి మద్రాసునుండి ఢిల్లీకి అదనంగా ఎక్స్‌ప్రెస్ రైలు ప్రవేశపెట్టబడుతుందనీ, ఈ ఎక్స్‌ప్రెస్ డీలక్స్‌వేళల్లో వారానికి రెండుసార్లు నడుస్తుందనీ, మద్రాసునుండి హైదరాబాద్‌కు అదనంగా రైలును వేయడం ఇప్పుడు సాధ్యపడదనీ, జంటమార్గము వేయడం పూర్తయిన తరువాత ఆ విషయము పరిశీలించబడుతుందనీ శ్రీ సింగ్ చెప్పారు. ఒంగోలునుంచి హైదరాబాద్‌నకు జి. టి ఎక్స్‌ప్రెస్‌లో కొన్ని సీట్లను రిజర్వుచేసే విషయాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. దక్షిణ రైల్వే డివిజనల్ సూపరిడెంటు శ్రీ చోప్రాకూడా శ్రీ సింగ్ వెంట వున్నారు.

దేవస్థానం బస్సుల జాతీయకరణ

ఈ బస్సుల జాతీయం చేయ్యరాదంటూ దేవస్థానాలవారు (శ్రీశైలం దేవస్థానంవారు), శాసనసభ్యులు. ప్రజలుగూడా విజ్ఞప్తులు చేసుకొనివున్నారని. ఈ విజ్ఞప్తుల ప్రకారం నడుచుకోడానికి ప్రభుత్వం ముందుకు తూగిందని, అయితే రాష్ట్ర న్యాయశాఖవారు ప్రభుత్వం ఈ విషయంలో స్వయంగా ఏమిచేయడానికి వీల్లేదనీ, రోడ్డురవాణాసంస్థవారు వారిస్కీమును అందజేసినప్పుడు ప్రభుత్వం అ స్కీము దేవస్థానాలబస్సుల రూట్లను వర్తించకుండా తమ నిర్ణయాన్ని ప్రకటించ వచ్చని సలహాఇచ్చారని మంత్రి తెలియచేశారు.

ఇప్పుడు ప్రభుత్వం ఈ రెండోమార్గాన్నే అనుసరించవలసి వున్నది' అన్నారు.

శ్రీ శైలం దేవస్థానం బస్సుల సంగతిని గూర్చి మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో బస్సులజాతీయం ప్రథమదశలో ఈ దేవస్థానం వారు మూడు రూట్లలో నడుపుతున్న నాల్గు బస్సులను జాతీయంచేయడం జరిగిందని, అందుకు ప్రభుత్వంగూడా ఆమోదించి వున్నదని కాబట్టి ఈ వ్యవహారంలో ఇప్పుడు ఏమి చేయడానికి లేదని మంత్రి విశదంచేశారు. రెండోదశలోమాత్రం ఈదేవస్థానం బస్సులను తీసుకోవడం జరక్కపోవచ్చునన్నారు. రోడ్డు రవాణాసంస్థవారు గనుక, ఇప్పుడు తాము తీసుకొనివున్న 4 బస్సులనుగూడా, నడపడం సాధ్యంకాదనుకునేపక్షంలో, ఆ రూట్లను తిరిగి దేవస్థానానికి త్రిప్పి అప్పగించవచ్చుననిగూడా మంత్రి తెలియజేశారు. ఇదంతా రోడ్డురవాణా సంస్థ చూసుకోవలసిన వ్యవహారం అన్నారు.

దేవస్థానాల బస్సులను దేవస్థానాలే నడుపుకోవాలన్నది ప్రభుత్వం ఉద్దేశమని, దేవాలయాల ఆదాయం తగ్గేపనులుచేయడం ప్రభుత్వం ఆలోచన కాదనిగూడా ఆయన విశదంచేశారు.



ఫోన్ నం. 559 గ్రాము: గుడ్‌విల్

శ్రీ రామా లారీ ట్రాన్స్‌పోర్టు కంపెనీ

హైదరాబాద్ రోడ్డు - **విజయవాడ-1**

బ్రాంచి: ఓల్డు బీట్ రోడ్ - వరంగల్ (ఫోను 387)

కాంట్రాక్టర్సు: మహదేవ్‌పూర్ ఐ.యల్.టి.డి. బ్రాంచికి

విజయవాడ నుండి వరంగల్‌కు డైలీ పార్శిల్ లారీ సర్వీసు గలదు.

సకాలములో సరకులను మా స్వంత లారీలపై భద్రంగా రవాణా చేయబడును

ఒకసారి దయచేసి ప్రయత్నించిన మీకే తెలియగలదు.

ఫోను : 1259 గ్రాము : ప్రెసిషన్

దుర్గా డీసెల్ హౌస్ (రిజిష్టర్డు)

మైకో-బాష్ సర్వీస్ ఏజంట్సు

గోపాలరెడ్డి రోడ్, **విజయవాడ-2.**

పెర్కిన్సు	మెడోస్	డేవిడ్ బ్రౌన్	లిష్టర్
బెంజి	ఫోర్డుసన్	బైలారన్	సిడ్లీ
లేలెండ్	ఫెర్గూసన్	పెట్టర్	నేషనల్

పైన తెలియపర్చిన డీసెల్ ఇంజన్ల పంపులు, పవర్ కేలిబ్రేషన్, అరుగుదల తక్కువగావున్న [illegible]త నాజిల్సు రీ కండీషనింగ్, ఆధునిక యంత్రములపై అనుభవంకల పనివారిచే ఆటోమొబైల్ ఇంజనీరు పర్యవేక్షణ క్రింద సకాలంలో చేయబడును

మైకో-బాష్ ఎలిమెంట్సు, నాజిల్సు, ఫిల్టర్సు మా వద్ద సరసమైన ధరలకు లభించును.

BEZWADA MOTOR STORES,

CONVENT STREET, P B NO 84

VIJAYAWADA-1

Phones:
Office: 240
Work shop: 1478
Residence: 296

Grams.
'BEZMOTORS'

Dealers for

STANDARD CARS & PARTS

for

Krishna &
West Godavary Districts.

★

Dealers for

TYRES

&

TUBES.

AUTHORISED DEALERS

FOR

DODGE

TRUCKS AND CARS

FOR

Srikakulam, Visakhapatnam,
East Godavary, West Godavary,
Krishna, Nellore, Cuddapah,
Chittor, Kurnool &
Anantapur Districts

of

Andhra Pradesh.

★

ATTRACTIVE
HIRE PURCHASE FACILITIES.

Dealers for

PERKINS
ENGINES
& Parts

for

Krishna, East &
West Godavary Districts.

★

GENUINE
MOPAR

&

MEADOWS
PARTS

&

ACCESSORIES
AVAILABLE AT
REASONABLE RATES.

SERVICE IS A SPECIALITY.

Edited, Printed and Published by J. Bhaskara Rao, Ravaana Samaachar, Congress Office Road, Vijayawada-2 and Printed at Graama Swarajya Press, Vijayawada-2
Wrapper Printed at Sri SaradaPress, Vijayawada-2.